# సూర్య

కోటి దినపత్రిక

18వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 13 జనవరి 2025 : పేజీలు 8


## మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**-రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి**



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :రాయచోటి మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాయచోటి మున్సిపల్ కార్యాలయానికి ఐసిఐసిఐ బ్యాంకు వారు డొనేట్ చేసిన 5 ఎలక్ట్రిక్ ఆటోలను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గతంలో రాయచోటి మునిసిపాలిటీ అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనుకబడి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మున్సిపాలిటీ అభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేసి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. మిగతా 2లో




## ఉపాధి పథకం కింద పనిచేస్తున్న వారికి

# ఉద్యోగ భద్రత కరువు


**కేపల్లి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లాలోని రాజంపేట రాయచోటి మదనపల్లి డివిజన్లోని 30 మండలాలలో ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న ఉద్యోగులకు భద్రత కరువైనది. ఈ జిల్లాలో సుమారు 1500 మంది వివిధ కేటగిరీలలో ఇంజనీరింగ్, మిగతా 2లో

## ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు

**- రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాష్ట్ర, జిల్లా ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో ప్రజలు భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను అందమైన రంగవల్లికలు, పిండివంటలు, ఆటపాటలతో బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాలతో జరుపుకోవాలన్నారు. ప్రజలందరూ భోగి మంటల వెచ్చటి వెలుగులతో పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని పొంది మకర సంక్రాంతి కాంతులతో ప్రతి ఇల్లు సౌభాగ్యాలతో శోభాయమానంగా వెలుగొందాలన్నారు. కనుమ కాంతులతో పల్లె సీమలు పశుసంపద, వ్యవసాయ, పంటలతో సుభిక్షంగా కలకళలాడాలన్నారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పొంది ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరారు.



# గోకులాల నిర్మాణంతో ప్రతి పాడిరైతు ఇంటింటా పండగే

**- దాసరిపల్లి జయచంద్రారెడ్డి**



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** కరువు ప్రాంతమైన తంబళ్లపల్లెలో జీవనాధారమైన పాడి పరిశ్రమకు మన ప్రభుత్వం మంజూరు చేసిన గోకులాల నిర్మాణంతో ప్రతిపాడి రైతుల ఇంటింటా పండుగేనని తంబళ్లపల్లె నియోజకవర్గం ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి కొనియాడారు. ఆదివారం మండలంలోని గోపిదిన్నె దళితవాడలో పల్లె పండుగలో నిర్మించిన గోకులాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలోని కూటమి పాలనలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి సమస్యను పరిష్కరిస్తూ ముందుకు దూసుకు పోతున్నట్లు చెప్పారు. తంబళ్లపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం మంత్రి రాంప్రసాద్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో పాటు ఢిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ సహాయాన్ని కోరినట్లు చెప్పారు. నేడు తంబళ్లపల్లెను అన్ని రంగాలుగా అభివృద్ధి చేయడానికి రేయింబవళ్లు నా వంతు కృషి చేస్తున్నానని స్థానిక నాయకులు,ప్రజలు సైతం తనకు అండగా నిలవాలన్నారు. గోపి దిన్నె నుండి టిడిపి నాయకుడు చంద్ర, మిగతా 2లో

# కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

### -కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గాజుల భాస్కర్



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** పార్లమెంట్‌లో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి హేళనగా మాట్లాడి అంబేద్కర్ పేరును ఫ్యాషన్ అంటూ అవమానించారని వెంటనే అనూషను బర్తరఫ్ చేయాలని అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల భాస్కర్ పేర్కొన్నారు. పట్టణంలోని మాండవ్ నేత సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లే కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభలో అంబేద్కర్ పేరు చెప్పగానే బీజేపీ ఎంపీలు నవ్వుతున్నారన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం నేటికీ మనకు శాసనం అన్నారు. మన ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన హక్కు అని ప్రజలు సమానంగా,స్వేచ్ఛగా, సగౌరవంగా బతుకుతున్నారు అంటే రాజ్యాంగం కల్పించిన హక్కు వల్లే అన్నారు. బ అందుకే కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అంబేద్కర్ జపం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో చీఫ్ సెక్రటరీ అమీర్, సల్మాన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మన్సూర్ అలీ ఖాన్, దర్బార్ భాష, చెన్న కృష్ణ, మంజునాథ,బాబా సర్దార్, మహమ్మద్ రఫీ, రియాజ్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పుతో సీనియర్ సిటిజన్లలో వెల్లివిరిసిన ఆనందం

### - అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎన్.మునిగోపాలకృష్ణ వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** సుప్రీంకోర్టు తీర్పు సీనియర్ సిటిజన్లకు వరమని ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మరియు మదనపల్లి అధ్యక్షులు ఎన్.మునిగోపాల కృష్ణ పేర్కొన్నారు.ఆదివారం స్థానిక మదనపల్లె జిఆర్టి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు ఎపి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోషియేషన్ సమావేశం మునిగోపాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు.కార్యదర్శి ఇంచార్జి వియం నాగరాజు,కోశాధికారి ఉస్మాన్,గౌరవాధ్యక్షులు డాక్టర్ మునిరత్నమయ్య,వైస్ ప్రెసిడెంట్ జగన్ మోహన్,ఆర్గనైజర్ కృష్ణమూర్తిల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షులు మునిగోపాల కృష్ణ మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు వలన వయోవృద్ధుల ఆస్తులను పిల్లలకు రాసి ఇచ్చిన కూడా వారు తల్లిదండ్రులను సక్రమంగా సంరక్షించకుంటే ఆ అస్తులను తిరిగి తల్లిదండ్రులకే చెందుతుందని కోర్టు వెల్లడించిన తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేశారు.అనంతరం ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా యాదగిరి,ఆఫ్రిద్ కుమారి హేమ రిలేషన్షిప్ మేనేజర్స్ సీనియర్ సిటిజన్స్ కు ఫేషియల్ కెమెరా ద్వారా విశ్రాంత ప్రభుత్వ పెన్షనర్లకు లైఫ్ సర్టిఫికెట్స్ అందజేశారు.అలాగే ఐసిఐసిఐ బ్యాంకులో సీనియర్ సిటిజన్లకు ప్రత్యేకంగా సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మునిరత్నమయ్య,ఢిల్లీ యూనివర్సిటి ప్రొఫసర్ చంద్రశేఖర్, నాయకులు శ్రీనివాసులు, తిమ్మయ్య,ధనలక్ష్మి,మనోరమ, డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావు,ప్రొఫసర్ శ్రీనివాసులు,నవల రచయిత టి.యస్.ఏ కృష్ణమూర్తి, రామచంద్రయ్య,కృష్ణ కుమార్,ఎన్.వి.నాయుడు,జగన్ మోహన్,కృష్ణమూర్తిలు పాల్గొన్నారు.

# వైసిపి నాయకులకు ఘన సన్మానం



**రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు మండలంలోని వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధిగా పంజం సుకుమారెడ్డి ,జిల్లా యువజన విభాగం అధ్యక్షుడుగా వెలక చర్ల శివారెడ్డిని నియమించినందుకు ఆదివారం వైసిపి కార్యాలయంలో తాజా మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త గుత్తి రెడ్డి హరినాథ్ రెడ్డి లు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పదవులకు సహకరించిన మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# వైయస్సార్సీపి యువజన విభాగం అధ్యక్షుడిగా వెలగచర్ల శివారెడ్డి



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** తిరుపతి: ఇటీవలే వైఎస్ఆర్సిపి అన్నమయ్య జిల్లా యువజన విభాగం అధ్యక్షుడిగా వెలగచర్ల శివారెడ్డి ని నియమించిన సందర్భంగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు తో కలిసి ఈరోజు ఉదయం మాజీ మంత్రి పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, వారి తనయుడు రాజంపేట పార్లమెంట్ సభ్యులు పీవీ మిథున్ రెడ్డినిలి వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమ్ అందచేసి కృతజ్ఞతలు తెలియజేసిన శివారెడ్డి, నవీన్, తదితర నాయకులు.

# షూటింగ్ బాల్ క్రీడాకారునికి బెల్లె రెడ్డిప్రసాద్ ఆర్థికసాయం

### - ఎమ్మెల్యే సమక్షంలో రూ.10 వేలు అందజేత



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ షూటింగ్ బాల్ క్రీడాకారుడు షేక్ యూసఫ్‌కు టిడిపి నియోజకవర్గం బీసీ నాయకులు,కురబ సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లె రెడ్డి ప్రసాద్ ఆర్థికసాయం అందజేశారు.ఆదివారం ఎమ్మెల్యే షాజహాన్ బాషా సమక్షంలో రూ.10 వేలు నగదు అందజేసి ఉదారతను చాటుకున్నారు.ఈ సందర్భంగా బెల్లె రెడ్డి ప్రసాద్ మాట్లాడుతూ మదనపల్లి పట్టణానికి చెందిన యువకుడు అంతర్జాతీయ స్థాయి షూటింగ్ బాల్ క్రీడల్లో రాణించడం గర్వకారణమన్నారు.సదరు క్రీడాకారుడుని మరింత ప్రోత్సహించడానికి తనవంతుగా ఆర్థిక సాయం అందజేయడం జరిగిందన్నారు.దీనిపై ఎమ్మెల్యే మాట్లాడుతూ బెల్లె రెడ్డి ప్రసాద్ క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు.సేవా కార్యక్రమాల్లో ఆయన ఎప్పుడు ముందు ఉంటారని ప్రశంసించారు.అదేవిధంగా యూసఫ్ అంతర్జాతీయ స్థాయి షూటింగ్ బాల్ క్రీడలో సత్తాచాటాలని ఆకాంక్షించారు.

# ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు : సిఐ యుగంధర్



**పీలేరు మేజర్ న్యూస్:**సంక్రాంతి పండుగను అందరూ కుటుంబాలతో సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటున్నాము. పండుగను అవకాశంగా తీసుకొని ఎవరైనా కోడిపందాలు కానీ, గ్యాంబ్లింగ్ కానీ మరి ఏ ఇతర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినట్లయితే అటువంటి వారిపైన చట్టపరంగా కఠినమైన చర్యలు తప్పవు. సీఐ యుగంధర్ తెలిపారు టౌన్ మండలంలో మఫ్టీ లోను మరియు యూనిఫామ్ లోను పోలీసు వారిని స్పెషల్ పార్టీలు, రూట్ మొబైల్స్ ఏర్పాటు చేయడమైనది. కొంతమంది పర్మిషన్ తీసుకున్నాము అని చెప్పి మిమ్మల్ని మోసగించే ప్రయత్నం చేస్తారు. అటువంటి వారి మాటలు విని మోసపోవద్దు. పండుగ పూట అనవసరంగా కేసులలో ఇరుక్కొని ఇబ్బందులు పడొద్దు మరియు మీ కుటుంబాలను ఇబ్బందులకు గురి కానివ్వద్దు.మండలంలో ఎక్కడైనా కానీ ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు కోడిపందాలు కానీ గ్యాంబ్లింగ్ కానీ అసభ్యకరమైన డాన్సులు కానీ మొదలగునవి జరిగినా, జరుగుటకు అవకాశం ఉన్నా పోలీసు వారికి సమాచారం ఇవ్వవలసిందిగా కోరుతున్నాము. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి ధన్యవాదాలు.

# ఆపస్ ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) ఆధ్వర్యంలో ఆదివారం స్వామి వివేకానంద జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది.మదనపల్లి పట్టణం,సొసైటీ కాలనీ,ఆపస్ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి రెడ్డి శేఖర్ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఆపస్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి మాట్లాడుతూ నేటి యువత అనేక వ్యసనాలకిలోనై,చెడు దారి పడుతున్నారని,ఇకనైనా స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు రావాలని,స్వామి వివేకానంద కలలుగన్న భారతావని నిర్మాణం యువతతోనే సాధ్యమవుతుందని,ప్రపంచంలో ఏ దేశానికి లేని యువ సంపద భారతదేశానికి ఉందని ఇది సక్రమంగా ఉపయోగపడినప్పుడే స్వామి వివేకానంద ఆశయాలు సాకారమవుతాయి. అలాగే ఉపాధ్యాయులు నైతిక విలువలతో కూడిన విద్యను అందించి జాతీయ నాయకుల యొక్క జీవితాలను విద్యార్థులకు తెలియజేయాలని కోరారు.అనంతరం ర్యాలీగా వచ్చి సొసైటీ కాలనీలోని వివేకానంద విగ్రహానికి పుష్పాలంకరణ చేయడమైనది.ఈ కార్యక్రమంలో ఆపస్ నాయకులు భాస్కర్,హరినాథ్,భీమ్లా నాయక్, రమణప్ప,సిద్ధారెడ్డి,గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు




**(మొదటి పేజీ తరువాయి)** మున్సిపాలిటీలోని ప్రతి వీధికి ఆటోలను పంపి చెత్త సేకరించి పట్టణాన్ని చెత్తరహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. రాయచోటి పట్టణంలోని ఐసిఐసిఐ బ్యాంక్ వారు 48 లక్షల రూపాయలు విలువచేసే ఐదు ఎలక్ట్రిక్ ఆటోలను మున్సిపాలిటీ అభివృద్ధికి డొనేట్ చేయడం ఎంతో శుభ పరిణామమన్నారు. రాబోయే రోజులలో రాయచోటి మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిఐసిఐ బ్యాంకు సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ భద్రత కరువు

**(మొదటి పేజీ తరువాయి)**జూనియర్ ఇంజనీర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏపీవోలుగా పనిచేస్తున్నారు. ఈ పథకం కేంద్ర కాంగ్రెస్ పార్టీ పాలనలో రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు అన్ని రాష్ట్రాలలో ప్రవేశపెట్టి నేటికీ అమలు చేస్తున్నారు. వర్షాలు సరిగా పడకపోవడం పంటలు ఎండిపోవడం గ్రామాలలో ఉపాధి దొరకక వేలాదిమంది ఉపాధి కోసం పట్టణాలకు వలస వెళ్లేవారు అలాంటివారిని గ్రామాలు వదిలి వెళ్లకుండా ఉండుటకు ఆయా గ్రామాలలో ఉంటూ సంవత్సరములో 100 రోజుల పని దినాలను ఆయా రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసి ప్రవేశపెట్టింది చెరువులు కుంటలలో సారవంతమైన వండ్రు మట్టిని రైతులు ట్రాక్టర్ల ద్వారా ఉపాధి కూలీలతో పనులు కల్పించి. పంటలు పండించుటకు దోహదం చేస్తున్నది వారి భూములలో నీటి నిలువుల నిమిత్తం చుట్టూ కందకాలు తవ్విస్తున్నారు. వారి భూములలో నీటి నిల్వలు ఉండటం కోసం పెద్దపెద్ద ఇంకుడు గుంతలు త్రవ్విస్తున్నారు. గ్రామాలలో పని లేని వారికి సర్వే చేయించి విచారించి వారికి పనులు ఇప్పించడం జాబ్ కార్డు ఇప్పించడంతో సకాలంలో వారికి బిల్లులు పెట్టి బిల్లులు మంజూరు చేయడం వారి బాధ్యత. అయితే ప్రభుత్వం వీరి చేత వెట్టి చాకిరి చేయిస్తున్నారు. సుమారు 20 సంవత్సరాలుగా వీరు పని చేస్తున్నప్పటికీ ని వీరికి ఉద్యోగ భద్రత లేదు. ప్రమోషన్లు టి ఏ, డి ఎ లు, ఇంక్రిమెంట్లు లేవు చాలి చాలని జీతాలతో పని చేస్తున్నారు.

# పాడిరైతు ఇంటింటా పండగే

**(మొదటి పేజీ తరువాయి)**లజగదీష్ నాయకుల ఆధ్వర్యంలో జయచంద్రారెడ్డి తోపాటు మండలం నుంచి వచ్చిన టిడిపి నాయకులకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, ఉత్తమ రెడ్డి, సిద్ధమ్మ, రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షుడు తులసీదర్ నాయుడు, పెద్దేరు ప్రాజెక్టు చైర్మన్ కొటాలశివకుమార్, వీరాంజనేయులు, బేరి శ్రీనివాసులు, సోమశేఖర్, ఆనంద్, లక్ష్మి నారాయణ నాయుడు, కాలా నారాయణ, శివ కుమార్ నాయుడు, నరసింహులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. తంబళ్లపల్లె వారపు సంతలో నిర్మించిన గోకులాన్ని మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి ప్రారంభించగా మాజీ జెడ్పిటిసి రామచంద్ర, పురుషోత్తం, ఆదిరెడ్డి, సుధాకర్ రెడ్డి, సామి రెడ్డి,రామలింగారెడ్డి, ధనశేఖర్, గంగుల్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, శంకర్ రెడ్డి, రామాంజులు, బిజెపి శంకర్ రెడ్డి, మస్తాన్, పీర్ల మాబు, ఐసుల కిట్ట, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బండలాగుడు పోటీలను ప్రారంభించిన మంత్రి

## బండలాగుడు పోటీలను ఆసక్తిగా తిలకించిన రైతులు ప్రజలు



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** రాయచోటి పట్టణం గాలివీడురోడ్డు ఎగువ అబ్బవరం అర్చన విద్యాసంస్థల యందు మన ఊరు – మన సంక్రాంతి సంభరాలు సందర్భంగా ఆదివారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఎడ్ల బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో భాగంగా అర్చన విద్యాసంస్థల కరెస్పాండెంట్ మదన మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎడ్ల బండలాగుడు పోటీలను నిర్వహిం చడం ఎంతో శుభప్రదమన్నారు. ఈ పోటీలలో ఒంగోలు జాతి ఎడ్లు కూడా పాల్గొనడం జరిగిందని గెలుపొందిన ఎడ్ల యజమానులకు మంత్రి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఇందులో మొదటి బహుమతి రూ 50 వేలు, రెండవ బహుమతి రూ 40 వేలు, మూడవ బహుమతి రూ 30 వేలు, 4 వ బహుమతి రూ 20 వేలు, 5వ బహుమతికి రూ10వేలు నగదు బహుమతులను అందజేయడం జరిగిందన్నారు. పోటీలలో పాల్గొన్న ఎద్దుల పోషకులకు ప్రతి ఒక్కరికీ కన్సిలేషన్ బహుమతులు ఇవ్వడం జరిగింద న్నారు. సాంప్రదాయ బద్ధంగా నిర్వహించినబండలాగుడుపోటీలనురైతులు, ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో అర్చన విద్యాసంస్థల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వండాడి గ్రామంలో నీటి సమస్య పరిష్కారం

## రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**చిన్నమండెం,మేజర్‌న్యూస్ :** చిన్నమండెం మండలం, వండాది గ్రామం ఎర్రగాట్లవాండ్లపల్లెలో 2 గోశాలలు, 2 బోర్ మోటార్ లను ఆదివారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగు తుందన్నారు. ఇందులో భాగంగా వండాడి గ్రామంలో అధిక నీటి సమస్య ఉండటంతో నూతన బోరు వేసి మోటార్ బిగించి గ్రామానికి నీటి సరఫరా చేయడం జరిగింద న్నారు. దీంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే రోజులలో రాయచోటి నియోజక వర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని ఇందుకు సంబంధించి ఆర్డబ్ల్యూఎస్ అధికారులు నీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి తగు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం మంత్రివండాది గ్రామంలో రెండు గోశాలలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వండాది బాబురెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్ రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వంతో రాష్ట్రంలో బిసిలకు ఒరిగింది శూన్యం

## – బీసీహెచ్పీఎస్ అధ్యక్షులు బోడెం రాజశేఖర్ విమర్శలు




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** బిసిల ఓట్లతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం బిసిలను మోసం చేస్తోందని,బిసిల పార్టీ అని చెప్పుకోవడం తప్ప బిసిలకు జరిగిన మేలు ఏమీ లేదని బిసి హక్కుల పోరాటసమితిఅధ్యక్షులుబోడెం రాజశేఖర్ విమర్శలు గుప్పించారు. ఆదివారం ది మదనపల్లె ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి అభ్యర్థులకు మద్దతు ఇచ్చి తప్పు చేశామనే భావనలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూటమి పాలన, కూటమి ప్రజాప్రతినిధుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. ముఖ్యంగామదనపల్లెలాంటి నియోజక వర్గంలో కూటమి పాలనలో బిసిలకు జరుగుతున్న అన్యాయంపై ధ్వజమెత్తారు. మదనపల్లె చుట్టూ జరిగిన, జరుగుతున్న భూదందాలపై సిఐడి విచారణ చేయాలనిడిమాండ్‌చేశారు. పేదలపైభూ కబ్జాదారుల పంజా పడి విలవిలాడుతున్నారని ఆరోపించారు. పేరుకు మాత్రమే బిసిల పార్టీలని, బిసిల అడ్డం పెట్టుకుని అధికారంలోకి వచ్చి, తరు వాత బిసిలకు పంగనామం పెట్టడం జరుగుతోందని విమర్శలు గుప్పించారు. ప్రజలకు మేలు చేస్తారని ఆశిస్తే ఇక్కడ స్వలాభం తప్ప మరేం లేదన్నారు. ఈ సమావేశంలో బిసిహక్కుల పోరాట సమితి నాయకులు రామలింగ, నాగేంద్ర,వెంకటేశ్వరయాదవ్ పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే చొరవ అమోఘం

## కొనియాడిన 30వ వార్డు టిడిపి నాయకులు



**మదనపల్లె టౌన్, మేజర్‌న్యూస్ :** ప్రజాసమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా చూపుతున్న చొరవ ప్రశంసనీయమని 30వ వార్డు టిడిపి ఇంఛార్జ్ దుబ్బిగాళ్ల భాస్కర్,టిడిపి మైనార్టీ విభాగం పట్టణ ప్రధాన కార్యదర్శి కూర్వల్లి మస్తాన్ వలిలు పేర్కొన్నారు. శనివారం వార్డు పరిధిలో ఏడాది కాలంగా నిరుపయోగంగా ఉన్న తాగునీటి బోరుకు మోటారు అమర్చి నీరు వదిలారు. దీంతో బోరు నుండి పుష్కలంగా నీరు వస్తోంది. ఈ సందర్భంగా దుబ్బిగాళ్ల భాస్కర్,మస్తాన్ వలి మాట్లాడుతూ నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తున్న నాయకుడు ఎమ్మెల్యే అని అన్నారు. సమస్య ఏదైనా సత్వరమే స్పందించి వాటిని పరిష్కరించడం ఎమ్మెల్యే మనస్తత్వమన్నారు. 30వ వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నా మన్నారు. ఇందుకు ఎమ్మెల్యే సహకారం మరవలేనిదన్నారు. నిరుపయోగంగా ఉన్న త్రాగునీటి బోరుకు మరమ్మతులు చేయించి నీటి సమస్యను పరి ష్కరించిన ఎమ్మెల్యేకి,స్థానిక టిడిపి నాయకులకు ప్రజల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్టర్ రమణ,వాటర్ మెన్ శ్రీనివాస కుమార్,లిఫ్ట్ డ్రైవర్ శివకుమార్,ఎలక్ట్రీషియన్ గోపాల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గోకులాల నిర్మాణాలతో పాడి పరిశ్రమకు ప్రోత్సాహం : రెడప్పరెడ్డి

**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు గోకులాల నిర్మాణాలతో పాడి పరిశ్రమకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని తద్వారా పాడి పరిశ్రమ అభివృద్ధి చెందుతుందని, రైతులకు ఆర్థిక చేయూత లభిస్తుందని కాకులారం పల్లి టిడిపి నేత రెడప్ప రెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు, మండలంలోని కాకులారం పల్లి గ్రామ పంచాయతీ పరిధి, తుమ్మల వారి పల్లి రైతు డి రామచంద్రారెడ్డి 2.30 లక్షలతో గోకుల పాడి పరిశ్రమ నిర్మాణం చేపట్టారు. ఆదివారం తుమ్మల వారి పల్లిలో కూటమి కార్యకర్తలతో కలిసి రెడ్డప్ప రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా రైతులకు చేయూత నిచ్చేందుకు అనేక పథకాల ద్వారా లబ్ధి చేకూరుతుందని మరిన్ని అభివృద్ధి పథకాలు అమలు చేసి కూటమి ప్రభుత్వం ముందుకుదూసుకు పోతుందని ఆయన తెలిపారు. పీలేరు మండలంలోని బాలంవారి పల్లి,జాండ్ల పంచాయతీ లో గోకులాన్ని కూడా ప్రారంభించినట్లు సంబంధిత అధికారులు



తెలిపారు. ఈకార్యక్రమంలోఇన్చార్జ్ ఏపీవో సుధాకర్, టెక్నికల్ అసిస్టెంట్ రియాజ్, రైతులు మొగులేశ్వర, ముని, వెంకటరమరెడ్డి, మహిళా రైతులు రెడ్డమ్మ, నీరజ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైసీపీ యువనాయకుడు ఇర్ఫాన్ పుట్టినరోజు వేడుకలు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** వైఎస్సార్సీపీ యువనాయకుడు కొత్తిండ్లు ఇర్ఫాన్ పుట్టినరోజు వేడుకలు శనివారం రాత్రి ఘనంగా జరిగాయి. హిందూస్థాన్ బాయ్స్,వైఎస్సార్సీపీ యువత మిత్రుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ వైఎస్ఆర్సిపిపార్టీకార్యక్రమాల్లోఇర్ఫాన్ఎంతోచురుగ్గా పాల్గొంటార న్నారు. ఇర్ఫాన్ తల్లి సర్పంచిగా కొత్తిండ్లు పంచాయతీని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. చిన్న వయసులోనే ఇర్ఫాన్ రాజకీయంగా ఎంతో మంచి పేరు సంపాదించుకున్నారన్నారు. వైఎస్ఆర్సిపిబలోపేతానికినిర్విరామంగా పని చేస్తున్న ఇర్ఫాన్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులోఉన్నతపదవులుఅలంకరించాలనిఆకాంక్షించారు. అదేవిధంగా వైకాపామదనపల్లినియోజకవర్గంఇంఛార్జినిస్సార్అహ్మద్‌పార్టీ ప్రముఖులు ఇర్ఫాన్‌కుజన్మదినశుభాకాంక్షలుతెలిపారు. తనపైఅభిమానంతోపుట్టినరోజుశుభాకాంక్షలుతెలిపినప్రతిఒక్కరికిపేరుపేరునాఇర్ఫాన్‌కృతజ్ఞతలు తెలియజేశారు.

# పాపేపల్లి ఉరుసు మహోత్సవానికి హాజరుకండి

## – ఎమ్మెల్యేకి ఉరుసు ఉత్సవ కమిటీ సభ్యుల ఆహ్వానం



**పెద్దమండ్యం,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం,పెద్దమండ్యం మండలం,పాపేపల్లె పంచాయతీ,పి.తురకపల్లె నందు ఈనెల 19,20 తేదీలలో నిర్వహించతలపెట్టిన ఉరుసు మహోత్సవానికి హాజరుకావాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డికి ఉరుసు ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆహ్వానించారు. ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్యేని వారి స్వగ్రామమైన సదుం మండలం,యర్రతివారిపల్లెలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే ఉత్సవాల నిర్వహణకు రూ. 20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా ఉరుసు ఉత్సవాలకు తప్పకుండా హాజరవుతానని తెలిపారు. ఈ సందర్భంగా ఉరుసు ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈనెల 19 ఆదివారం (గంధం),20వ తేదీ సోమవారం ఉరుసు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. ఉరుసు ఉత్సవాలకు ప్రముఖులకు ఆహ్వాన పత్రికలను అందజేశామని,ప్రజలు పెద్దఎత్తున త్వరలో వచ్చి ఉరుసును జయప్రదం చేయాలన్నారు.

# పశువుల షెడ్లను ప్రారంభించిన మంత్రి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదివారం రాయచోటి మండల పరిధిలోని గుంటిమడుగు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మూడు పశువుల షెడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల సంక్షేమం కోసం పశువుల షెడ్లను మంజూరు చేయడం జరిగిందని పాడి రైతులు పశువుల షెడ్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్నమయ్య జిల్లాలో ఎక్కువమంది పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారని పాడి పరిశ్రమ అభివృద్ధికి పశుసంవర్ధక శాఖ అధికారులు బాగా పని చేయాలన్నారు. పశువుల షెడ్లు నిర్మించడం వల్ల ఎండాకాలం, వానాకాలంలో పశువుల సంరక్షణకు ఈ షెడ్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.



# ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయరాదు

- ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి
- రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**చిన్నమండెం,మేజర్‌న్యూస్ :** ప్రజలు వివిధ సమస్యలపై ప్రజా దర్బార్ కార్యక్రమానికి వస్తుం టారని ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చే సమస్య లను నిర్లక్ష్యం చేయకుండా అప్పటికప్పుడే పరిష్క రించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం చిన్నమండెం మండలం బోరెడ్డి గారిపల్లె లోని తమ నివాసం నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అన్నమయ్య జిల్లాలో సమస్యలు అధికంగా ఉన్నాయని దీంతో ప్రజలు ప్రజా దర్బార్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో వచ్చి తమ సమస్యలు తెలియజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని వివిధ శాఖల అధికారులు ప్రజాదర్బార్ లో వచ్చే సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎక్కువగా భూ సమస్యలు వస్తున్నాయని రెవెన్యూ అధికారులు భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల సమస్యలను స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి

రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాయచోటి మండలం, వరిగ పాపిరెడ్డిగారి పల్లెలో నూతనంగా నిర్మించిన పశువుల షెడ్డునుమంత్రిమండిపల్లిరాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల సంక్షేమానికి అధిక నిధులు ఖర్చు ఖర్చు చేస్తోందని పాడి రైతులు ప్రభుత్వ ప్రోత్సా హకా లను అందిపుచ్చుకోవాలన్నారు. రాయచోటి నియోజకవర్గానికి దాదాపు 300 పశువుల షెడ్లు మంజూరు చేయడం జరిగిందని పాడి రైతులు పశువుల షెడ్డు ను ఉపయోగించుకొని పశువులకు ఎటువంటి వ్యాధులు సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గానికి మంజూరైన పశువుల షెడ్లను అధికారులు త్వరితగతిన పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకు రావాలన్నారు.

# స్వామి వివేకానంద 162వ జయంతి

- మదనపల్లి ఎమ్మెల్యే ఎం.షాజహాన్ బాషా పిలుపు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** స్వామివివేకానంద162వజయంతిని పురస్కరించుకొని ఆయన యువతకి ఆదర్శమూర్తిగా నిలిచిన తీరు స్మరించుకుంటూ, మదనపల్లి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నందు వైభవంగా యువజన దినోత్సవ వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మదనపల్లి ఎమ్మెల్యే ఎం.షాజహాన్ బాషా తెలుగు దేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు, స్వామి వివేకానంద యొక్క ఆధ్యాత్మిక ఆశయాలను ప్రస్తావిస్తూ, యువతలో ఉత్సాహం, నైతికత మరియు సమాజ సేవా భావాన్ని పెంపొందించే విధంగా వారి మార్గదర్శకతను అందరూ గుర్తించాల్సిన అవసరం ఉందని చెప్పారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ వేడుకలో ప్రజలకు స్వామి వివేకానంద వారు పేర్కొన్న జీవిత సూత్రాలను పాటిస్తూ, సమాజంలో మంచి మార్పులు తెచ్చే అవకాశాలు ఉంటాయని,ప్రతి యువతీ,యువకుడి కృషి అత్యంత కీలకమని పేర్కొన్నాడు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు పులి శ్రీనివాసులు,టిడిపి నాయకులు నాదెళ్ల శివన్న,గుత్తికొండ త్యాగరాజు,బెల్లె రెడ్డిప్రసాద్, డ్యాన్స్ రెడ్డెప్ప,కంచర్ల మల్లికార్జున నాయుడు,కోన భాస్కర్,జయచంద్ర,ఆదెప్ప,పసుపులేటి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వం కళాశాలలో మిన్నంటిన సంక్రాంతి సంబరాలు



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపం లోని విశ్వం ఇంజినీరింగ్ కళాశాలలో ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సంప్రదాయ పోషణకు ప్రతీకగా ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపకులు సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. పండగ సందర్భంలో కోలాటం,రంగోలీ పోటీలు,మట్టి బొమ్మల ప్రదర్శన ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. విద్యార్థుల ఉత్సాహం మరియు సృజనాత్మకతకు ప్రతీకగా ఈ కార్యక్రమాలు కళాకారుల ప్రతిభను వెలుగులోకి తెచ్చాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి మాట్లాడుతూ సంస్కృతి సంప్రదా యాల పరిరక్షణ మన బాధ్యత అన్నారు. సంక్రాంతి పండుగ ఆధునికతలో మునిగిపోతున్న యువతకు మంచి సందేశం అందిస్తుందని తెలిపారు. అలాగే,ఎంబీఏ విభాగ అధిపతి డాక్టర్ జి.ఎల్.మీనా మాట్లాడుతూ విద్యార్థుల కృషిని ప్రశంసిస్తూ,ఇలాంటి కార్యక్రమాలు వారి వ్యక్తిత్వవికాసానికి సహకరిస్తాయ న్నారు. చివరిగా విజేతలకు బహుమతులు అందజేసి వారిని ప్రోత్సహించారు. విద్యార్థులు అధ్యాపకులు కలిసి విజయవంతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# స్వామి వివేకానందను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

- ఆయన జయంతి వేళ పలువురు ప్రముఖుల పిలుపు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** స్వామి వివేకానందను నేటితరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు ప్రముఖులు పిలుపునిచ్చారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని మదనపల్లి పట్టణం,సొసైటీ కాలనీ పార్క్ వద్ద గల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. డీఎస్పీ కొండయ్య నాయుడు,మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి,లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి,విజయభారతి హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు,బిజెపి నాయకులు ఎల్లంపల్లి ప్రశాంత్,ఆకుల కృష్ణమూర్తి, జబ్బల శ్రీనివాసులు,వరదారెడ్డి నారదరెడ్డి, బండి ఆనంద్, గుడ్ విల్ కంప్యూటర్స్ అధినేత అజయ్ కుమార్, నర్రీ బాబాయ్,ఎమ్మార్పిఎస్‌నరేంద్ర, రామిరెడ్డిగారి పల్లి రమణారెడ్డి, పచ్చిపాల వసంత కుమార్,గంధర్వ రెడ్డి,బండి బాలాజీ,జగదీష్, వీఏఎఫ్ గుంపు భాను ప్రకాష్, ఏబీవీపీ నాయకులు సాయి హితేష్, శ్యామ్, టీఎన్ఎస్ఎఫ్‌మార్ప్రిరమేష్‌చౌదరి,అపస్ నాయ కులు రమణారెడ్డి,పూజారిఅంజి,హెూటల్ శంకర, సీఐలు, ఎస్.ఐలుతదితరులునివాళులర్పించారు. ఈ సందర్భంగాపలువురుమాట్లా డుతూ చిన్న వయ స్సులోనే ఎంతోమేధోశక్తినికలిగిన మహనీయుడు వివేకానంద అని కొనియాడారు. తన ప్రసంగాలతో యువతను ఉత్తేజపరిచారన్నారు. ముఖ్యంగా చికాగో సదస్సులో ఆయన ప్రసంగం ప్రపంచ దేశాల ప్రతి నిధులను మంత్రముగ్ధుల్నిచేసిందన్నారు. ఆయనఆశయ సాధన కోసం యువత కృషిచేయాలని పిలుపునిచ్చారు.

# మాజీ మంత్రి,ఎంపీని కలిసిన వైఎస్సార్సీపీ నాయకులు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి,పుంగనూరు ఎమ్మెల్యే డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిలను మదనపల్లి పట్టణానికి చెందిన వైసీపి కౌన్సిలర్ పి.ఈశ్వర్ నాయక్,కొత్తపల్లి మహేష్ బాబు,మల్లికార్జున రెడ్డి (చిప్పిలి మాజీ సైనికుడు),చరణ్ యాదవ్ తదితరులు తిరుపతిలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా మాజీ మంత్రి,ఎంపీలకు పుష్ప గుచ్ఛంఅందజేసిముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలకు పెద్దిరెడ్డి కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. వారు తమను ఎంతో ఆప్యాయంగా పలకరించారన్నారు. కూటమి ప్రభు త్వంపై వస్తున్న వ్యతిరేకతను చక్కగా సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ లోపాలను ప్రజలకు వివరించాలని సూచించారన్నారు. అదేవిధంగా ఇంఛార్జ్ నిస్సార్ అహ్మద్,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డిల నేతృత్వంలో మదనపల్లి నియోజకవర్గంలో వైకాపాను మరింత పటిష్టం చేస్తామని వివరించడం జరిగిందన్నారు.

# సిమెంటు రోడ్డును ప్రారంభించిన మంత్రి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదివారం రాయచోటి మండలం, కాటిమాయకుంట, కురవపల్లెలో నూతనంగా నిర్మించిన సిమెంటు రోడ్డునుప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి సిమెంటు రోడ్లు వేయడంజరుగుతుందనిఇందులోభాగంగాకాటిమాయకుంట, కురవపల్లెలో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించడం జరిగింద న్నారు. ప్రస్తుతం నియోజక వర్గంలోని పలు గ్రామాలలో సిమెంటు రోడ్లు నిర్మాణంలో ఉన్నాయని కాంట్రాక్టర్లు సిమెంటు రోడ్లను నాణ్యతతో చేపట్టాలనినాణ్యత లోపం ఉన్నట్లయితే సహించేది లేదని హెచ్చరించారు. రాబోయేరోజులలోరాయచోటినియోజకవర్గంలోనిప్రతిగ్రామానికి సిమెంటురోడ్డునిర్మించిఅభివృద్ధిచేయడంజరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వివేకానంద జయంతి

**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** భారతీయ యువజన దినోత్సవం, స్వామి వివేకానంద జయంతి సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలేసి నివాళి అర్పించారు. అలాగే స్వామి వివేకానంద ఆశయాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముందుకు తీసుకెళ్తున్నారని స్వామి వివేకానంద కలలు కన్న భారతదేశాన్ని తీసుకురావడానికి అహర్నిశలు శ్రమిస్తున్నారని బిజెపి మండల అధ్యక్షులు కమలాపురం మనోహర్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసులు, అరుణ్ కుమార్ రాజు, భాను, రామకృష్ణయ్య, శివప్రసాద్, పరమేష్, మీనాక్షి సుబ్బరాయుడు, రవి ప్రకాష్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## నేడు వేంపల్లెలో శ్రీ గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం



వేంపల్లి, మేజర్‌న్యూస్: శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం శ్రీ గోదాదేవి సమేత వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ విశ్వనాథ రెడ్డి తెలిపారు.ఆలయ అర్చకులు అచ్యుత్ నారాయణా చార్యుల నేతృత్వంలో భక్తుల సహ కారంతో 13న భోగి రోజున సాయంత్రం 4 గంటలకు స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహిస్తున్న ట్లు తెలిపారు.కావున భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అవోపా ఆధ్వర్యంలో ఉచిత హోమియో క్యాంపు



బద్వేల్ టౌన్, మేజర్‌న్యూస్:బద్వేలు అవోపా ఆధ్వర్యంలో పేద ఆర్యవైశ్య వృద్ధులకు పెన్షన్, ఉచిత మందుల పంపిణీ, వస్త్రాలు పంపిణీ వంటివి దాతల సహకారంతో ఏర్పాటు చేయుట జరిగింది. వస్త్రాల పంపిణీ పబ్బతి హజరత్, వారి కుటుంబ సభ్యులు వాళ్ల తల్లిదండ్రుల జ్ఞాపకార్థము అందించడం జరిగింది. వీరి తరపున వీరి సోదరుడు పబ్బతి సత్యనారాయణ, రాష్ట్రఉపాధ్యక్షులు చపరపు సుబ్బారావు, కె.వి.సుబ్రహ్మణ్యం, గౌరవ సలహాదారులు పైడిమర్రి సుబ్రహ్మణ్యం, జాయింట్ సెక్రటరీ రాచపూడి వెంకటరత్నం, మహిళా మండలి సభ్యులు ధనలక్ష్మి, తదితర సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థము పబ్బతి హజరత్ వారి కుటుంబ సభ్యులు, శ్రీరామ్ సుప్రజా వీరి భర్త సురేష్‌లు సహకరించడం జరిగింది. బద్వేలు ఆవోపా ఆధ్వర్యంలో ఈరోజు ఉచిత హోమియో క్యాంపు నిర్వహించుట జరిగినది. అవోపా అధ్యక్షులు శ్రీ నూకల రెడ్డయ్య, ప్రధాన కార్యదర్శి సివి నాగేశ్వరరావు తెలిపినారు.

## ఉయ్యాలవాడ విగ్రహా ఏర్పాటుకు రూ.10వేలు ఆర్థిక సాయం



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో త్వరలో ఏర్పాటు చేసే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఏర్పాటుకు కల్లూరు ఆంజనేయులు రెడ్డి ఎక్స్ ఆర్మీ రామిరెడ్డిపల్లి తనవంతు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి పేర్కొన్నారు .ఈ సందర్భంగా కల్లూరు ఆంజనేయులు రెడ్డికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జ్ఞాపికను ఆయన అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందులలో ఉయ్యాలవాడ విగ్రహానికి ఆర్థిక సహాయాన్ని అందించే రెడ్డి కమ్యూనిటీ దాతలు ముందుకు రావాలని కోరారు. ఇంతవరకు పులివెందులలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం లేదని ప్రస్తుతం ఆ ఏర్పాట్లలో ఉన్నామన్నారు. త్వరలోనే ఘనంగా ఉయ్యాలవాడ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ నాయకులు రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి ఎద్దుల మారుతి మోహన్ రెడ్డి, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## షటిల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన సిఐ, ఎస్ఐ



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని పోలీసుల షటిల్ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటుచేసిన షటిల్ టోర్నమెంట్‌ను ఆదివారం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి ప్రారంభించారు. ఈనెల 12, 13 (ఆదివారం, సోమవారం) వ తేదీలలో ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్స్ తెలిపారు. ఈ టోర్నమెంట్ లో దాదాపు 34 టీములు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మొదట సిఐ మరియు ఎస్ఐ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన క్రీడాకారులతో పరిచయ కార్యక్రమం చేసుకుని అనంతరం టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి మాట్లాడుతూ క్రీడలు అనేవి ప్రతి మనిషికి శారీరక, మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. నేటి సమాజంలో ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు రోజులో కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించాలన్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన క్రీడాకారులు ఆటను స్నేహపూర్వకంతో ఆడాలన్నారు. గెలుపు ఓటములను సమానంగా ఆస్వాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల సర్కిల్‌కు సంబంధించిన పోలీసు సిబ్బంది మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## కోడి పందానికి సిద్ధం చేసిన స్థలాలు



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలో సంక్రాంతి వచ్చిందంటే కోడిపందాలు సై అంటారు. రెండు రోజులపాటు ముమ్మరంగా కొనసాగిస్తారు.మరి మురారి చింతల గ్రామంలో ఒక కోడిపందేలే కాదు, నక్క ముట్టి, జూదం, బుడకాటలు, మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా కొనసాగిస్తున్నట్టు సమాచారం. ఈ ఆటల మధ్య లక్షల్లో చేతులు మారుతుంటాయి. అలాగే దొండ్ల వాగు గ్రామంలో కూడా ఆడుతున్నట్టు సమాచారం. పోలీసులు మాత్రం ఎటువంటి పర్మిషన్ లేదు ఎవరు దొరికినా కేసు కట్టి వేస్తాము అంటున్న పులివెందుల రూరల్ సీఐ ఎన్.వి. రమణ అన్నారు. ఆయన మాట్లాడుతూ లింగాల మండలంలో కోడిపందాలకు ఎక్కడ పర్మిషన్ ఇవ్వలేదు అలాంటివి ఎక్కడ జరగవని ఆయన స్పష్టంగా అన్నారు. ఈ కోడిపందాలలో దొరికిన వారిపై చట్టపరంగా వారిపై కేసు నమోదు చేస్తామని ఆయన అన్నారు.అలాగే ప్రతి ఒక్కరు ఈ సంక్రాంతికి ఇంటి వద్ద ఉండి భార్య పిల్లలతో సాంప్రదాయపరంగా సంక్రాంతి సంబరాలు జరుపుకోవాలని ఆయన అన్నారు.

## రైతన్నకు అండగా కూటమి ప్రభుత్వం

### అటహాసంగా మినీ గోకులం పశువుల షెడ్లు ప్రారంభం



రాజుపాళెం, మేజర్‌న్యూస్ : రైతులు సంక్షేమం కోసం తెలుగు దేశం పార్టీ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఉపాధి హామీ పథకం కింద మంజూరైన మినీ గోకులం పశువుల షెడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఆదివారం పెద్ద ఎత్తుననిర్వహించారు అర్కటవేముల, సోమాపురం గ్రామాల్లో నిర్మితమైన మినీ గోకులం పశువుల షెడ్ల నిర్మాణాలను మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట మహేశ్వర రెడ్డి, కెసి కాలువ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ ధని రెడ్డి రామ చంద్రారెడ్డి సర్పంచ్ యత్తపు ప్రభావతి ప్రారంభించారు రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను కూడా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు రాబోయే రోజుల్లో రైతన్నలకు కూటమి ప్రభుత్వం ద్వారా మేలు జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి షాకీర్ అలీ ఖాన్ పర్లపాడు పశువైద్యాధికారి నారాయణరెడ్డి మండల ఉపాధి హామీ పథకం ఏపీఓ లక్ష్మీనారాయణ గ్రామ పంచాయతికార్యదర్శిమండల టిడిపి నాయకులు బయపు రెడ్డి సూర్య నరసింహ రెడ్డి యత్తపువెంకటసుబ్బన్న చంద్ర రైతులు పాల్గొన్నారు.

## భారత ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ కరపత్రాలు పంపిణీ

### బండి జకరయ్య నేతృత్వంలో కార్యక్రమం



కడప సిటీ, మేజర్‌న్యూస్ : కడప: భారత ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం కొత్త బస్టాండు, పాత బస్టాండు, వై వి స్ట్రీట్, గోకులాడ్జి, అప్సర సర్కిల్ ప్రాంతాలలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య నేతృత్వం వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తూ సామాన్య ప్రజలపై అధిక పన్నుల భారం మోపుతోందన్నారు. ఎంతో కీలకమైన కుల జనగణ నను తగిన విధంగా నిర్లక్ష్యం చేయడం దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనా రిటీల ప్రస్తుత స్థితిగతులను అర్థం చేసుకోవడానికి ప్రధాన అడ్డంకిగా మారిందన్నారు. మోదీ ప్రభుత్వం దేశ ఆస్తులను ఆదానీకి అప్పగించిందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఇవన్ని ప్రజా వ్యతిరేక చర్యలని పేర్కొన్న కాంగ్రెస్ పార్టీ, పార్లమెంట్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవమానించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కేబినెట్ నుంచి తొలగించాలని డిమాండ్ చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలపై జరుగుతున్న అన్యాయ చర్యలకు కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తం చేసింది. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇలాంటి ఉద్యమాలు మరింత బలంగా కొనసాగుతాయని బండి జకరయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పిసిసి ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, ఎఐసిసి కోఆర్డినేటర్ అబ్దుల్ సత్తార్, కుల్లాయప్ప, కదిరి ప్రసాద్ గౌడ్, సిరాజుద్దీన్, మైనుద్దీన్, పి.డి. సంజయ్ కాంత, హరిప్రసాద్‌లు పాల్గొన్నారు.

## కాశినాయన మండలంలో మినీ గోకులాలు ప్రారంభం

కాశినాయన, మేజర్‌న్యూస్: శ్రీ అవదూత కాశినాయన మండలం లోని వరికుంట్ల,గంగనపల్లె, మిద్దెల,ఉప్పలూరు గ్రామాల్లో ఆదివారం ఎంపీడీఓ మైథిలి,టీడీపీ మండల నాయకుడు బసిరెడ్డి రవీంద్రారెడ్డి ఆధ్వర్యం లో మినీ గోకుళాలను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ పల్లె పండుగలో బాగంగా ఏర్పాటుచేసిన మినీ గోకులాలు రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసింది అన్నారు. రైతుల పాడి పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వ సహకారం అందిస్తుందన్నారు. పేద బడుగు బలహీన వర్గాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది, టిడిపి నాయకులు పొలిరెడ్డి, నరసింహారెడ్డి,క్రిష్ణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రదాత

### వైకాపా, టిడిపిలు యువతను నిర్లక్ష్యం చేశాయి
### డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



వేంపల్లి, మేజర్‌న్యూస్: ప్రఖ్యాత భారతీయ ఆధ్యాత్మిక నాయకుడు, రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు,రామకృష్ణ మఠం వ్యవస్థాపకుడు స్వామి వివేకానంద యువతకు నిరంతర స్ఫూర్తి ప్రదాతనీ రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి కొనియాడారు. స్వామి వివేకానంద 162 వ జయంతిని వేంపల్లిలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద భారత దేశాన్ని ప్రేమించాడని,నిద్రాణమై ఉన్న భారతీయ సమాజాన్ని జాగృతం చేశారన్నారు. భారతీయ సంస్కృతీ, సాంప్రదాయాల విశిష్టతను అమెరికా, ఇంగ్లాండ్, తదితర దేశాలలో చాటి చెప్పిన భారత మాత ముద్దు బిడ్డ అని శ్లాఘించారు. రాష్ట్రం లోకాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువకిరణాల ద్వారా 7 లక్షల మందికి ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించిందనీ ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేసి రాజీవ్ యువశక్తి ద్వారా కొన్ని లక్షల మందికి స్వయం ఉపాధి కల్పించిదన్నారు.వైకాపా ప్రభుత్వం యువతను నమ్మించి మోసగించింది.ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేయలేదు.బడ్జెట్ కేటాయింపులు తగ్గించింది. టిడిపి కూటమి ప్రభుత్వం కూడా యువతను మోసం చేసింది.7 నెలలైనా మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయలేదు. నిరుద్యోగ భృతి క్రింద పైసా కూడా విడుదల చేయలేదన్నారు.టిడిపి కూటమి ప్రభుత్వం వెంటనే నిరుద్యోగ భృతిని అమలు చేయాలని,మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి వర్యులు డాక్టర్ సాకే శైలజానాథ్, పులివెందుల అసెంబ్లీ సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి,డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,బద్రి,వేమయ్య,సుబ్బ రాయుడు, వెంకటేష్, మహబూబ్ బాషా,వేమా రాజా,నాగ రాజు, రవి,రమణ,వినయ్, మదార్ తదితరులు పాల్గొన్నారు.

## మినీ గోకులాలని ప్రారంభించిన హెచ్‌ఎల్‌సి చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల మండలంలోని యర్రిపల్లె గ్రామంలో రెండు మినీ గోకులాలని హెచ్‌ఎల్‌సి చైర్మన్ శ్రీమారెడ్డి జోగిరెడ్డి, పులివెందుల టిడిపి మాజీ పట్టణ అధ్యక్షులు మద్దూరు వెంకటరామిరెడ్డి ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాగంగా ఎమ్‌పిడిఓ , టిడిపి గ్రామనాయకులు జనార్దన్ రెడ్డి, కులశేఖర్ రెడ్డి, తాడితలు పాల్గోనడం జరిగింది ఈ గోకులానికి గ్రామ రైతులు 10 శాతం అంటే 23000 రూపాయలు, ప్రభుత్వం తరుపున మిగిలింది కేటాయించడం జరిగింది. కావున అన్నీ గ్రామప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఆదర్శం స్వామి వివేకానంద



బద్వేల్ టౌన్, మేజర్‌న్యూస్: ఆదివారం బద్వేలు పట్టణంలో నెల్లూరు రోడ్డు నందు వున్న సిద్దేశ్వరీ కాంప్లెక్స్ నందుగల బద్వేలు పట్టణ అభివృద్ధి సొసైటి కార్యాలయం నందు స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవ వేడుక కార్యక్రమం పట్టణ అభివృద్ధి సొసైటి అధ్యక్షులు నానబాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యాన నిర్వహించడమైనది ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి స్మరించుకొని అనంతరం యువ నాయకులు మ్యాజిక్ షో మాస్టర్‌గా అనేక అవార్డుల గ్రహీత వైభవ్ ప్రసాద్ గారిని దుశ్శాలువా పూల బుకేతో ఘనంగా సన్మానించడమైనది. ఈ సందర్భంగా మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపకులు మరియు పట్టణ అభివృద్ధి సొసైటీ గౌరవాధ్యక్షులు డా.గానుగపెంట హనుమంతరావు మాట్లాడుతూ స్వామి వివేకానందుడు అమెరికాలోని చికాగో లో జరిగిన ప్రపంచ దేశాల సర్వ మత సమ్మేళనంలో భారతదేశం తరపున పాల్గొని భారతదేశ ఔన్నత్యాన్ని చాటిచెప్పారు, యువతకు ఆయన ఆదర్శం అన్నారు.వ్యవస్థపక అధ్యక్షులు బద్వేలు గురుమూర్తి మాట్లాడుతూ స్వామి వివేకానందని ఆదర్శంగా తీసుకొని భారత దేశ ఔన్నత్యాన్ని నిలపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ అభివృద్ధి సొసైటి గౌరవ సలహాదారు కె.వి సుబ్బారావు,కోశాధికారి పి.శ్రీనివాసుల్ రెడ్డి,ఆర్యవర్తక సంఘం కార్యదర్శి నాగరాజు,సాధన స్కూల్ కరెస్పాండెంట్ శ్రీనివాసులు, సొసైటి సభ్యులు బాసికాల శ్రీనివాసులు, పోలువెంగల్ రావు,రాశినేటి సుబ్రహ్మణ్యం, ఆవుల వెంకట్, బాలగురన్న, బోలా నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : ఒక ఆలోచనను స్వీకరించండి. దాని గురించే ఆలోచించండి. దాని గురించే కలగనండి. మీ నరనరాల్లో ఆఆలోచనను జీర్ణించుకుపో నీయండి. మిగతా ఆలోచనలను పక్కనబెట్టండి. ఇలా చేస్తే విజయం మిమ్మల్ని తప్పక వరిస్తుంది అని పోరుమామిళ్ల ఎస్సై కొండారెడ్డి, హ్యూమన్ రైట్స్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఫణి రావు, ఉపాధ్యాయులు రామకృష్ణ రెడ్డి లు పేర్కొన్నారు.కడపజిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని వివేకానంద భవ నంలో స్వామి వివేకానందజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటగా స్వామి వివేకానంద విగ్రహానికి పోరుమామిళ్ల ఎస్సైకొండా రెడ్డి, పెద్ద ఎత్తున హాజరైన వివేకానందుని అభిమానులు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతకు ఆదర్శమని, వివేకానందుడి ఆశయాలు, మార్గాలు అన్వేషించాలన్నారు. దీంతోఎటువంటి సమస్యకైనా పరిష్కారందొరు కుతుందన్నారు. అనంతరం పోరుమామిళ్ల లోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో వివేకానంద సభ్యులు,ఎస్సై కొండారెడ్డి మరియు డాక్టర్ ఆధ్వర్యంలో రోగులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కల్లూరి రామిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి .గంప శ్రీనివాసులు సుమంత్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉత్సాహం పెంపొందిస్తాయి

### ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్
### పుట్టా ప్రీమియర్ లీగ్ టీ10కు విశేష స్పందన





బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : క్రీడలు మానసిక ఉత్సాహం పెంపొందిస్తాయని మైదుకూరు నియోజకవర్గం సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు బ్రహ్మం గారి మఠం నంది పల్లె సెంటర్ ఎన్ గొల్లపల్లి లోని ఎన్జీపి గ్రౌండ్ నందు బ్రహ్మంగారి మఠం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి యువ నాయకులు పారిశ్రామికవేత్త కానాల మల్లికార్జున రెడ్డి, వెల్లటూరు సాంబశివరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పుట్టా ప్రీమియర్ లీగ్ టీ10 క్రికెట్ టోర్నమెంట్‌కు ఆదివారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చేశారు ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులతో కలిసి బ్యాట్ పట్టుకొని కాసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరుస్తూ ప్రోత్సహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన బ్రహ్మంగారి మఠం మండలంలో గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రతిభను వెలికి తీసేలాగా సంక్రాంతి సంబరాల్లో భాగంగా క్రికెట్ పోటీలు నిర్వహించడం శుభదాయకమని క్రీడాకారులు క్రీడలను స్ఫూర్తితో ఆడుతూ గెలుపు ఓటమిలో సహజమని భావిస్తూ స్నేహపూర్విత వాతావరణం లో క్రీడలను ఆస్వాదించాలని ఆయన తెలియజేశారు అనంతరం విజేతలుగా నిలచిన జట్టును అభినందిస్తూ ట్రోఫీని అందజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పూజ శివయ్య,పుట్టాల శివ యాదవ్,రామాంజనేయులు నాయుడు,మేకల సుధాకర్, నాగయ్య,గంగయ్య, బాలగని నారాయణ,గంగరాజు,మస్తాన్ టిడిపి కార్యకర్తలు క్రీడాకారులు పాల్గొన్నారు.

## మైదుకూరులో ఇంద్రప్రస్థ వెంచర్ ప్రారంభం




మైదుకూరు, మేజర్‌న్యూస్ : పట్టణంలోని ఇంద్రప్రస్థ వెంచర్‌ను ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైదుకూరు చుట్టు ప్రక్కల అధునాతన రోడ్లల ఏర్పాటు జరుగుతున్నాయని పట్టణం అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నామని గతంలో లక్ష్మి ఎలైట్ పార్కు వెంచర్‌ను కూడా ప్రారంభిచానని అన్నారు. ప్రస్తుతం ఎం.ఎల్.ఎన్ వెంచర్‌ను కూడా ప్రారంభించడంతో మైదుకూరు పట్టణం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. ప్రజలు ఈ వెంచర్‌లో భాగస్వాములు కావాలని కోరారు. కర్నూలు-కడప జాతీయ రహదారి ప్రక్కన కస్టమర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ఉత్తర్వులు మున్సిపాల్టి అనుమతులు పొందిన అతిపెద్ద విల్లాలు అని పేర్కొన్నారు. విశాలమైన స్థలంలో పార్కు, ఆటస్థలంతో పాటు అండర్ డ్రైనేజీ, ప్రతి ఇంటికి నీటి సరఫరా 40 అడుగుల సిమెంటు రోడ్డు, విద్యుత్ దీపాలతో సుందరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ పెరుగు నారాయణ యాదవ్, పట్టణ అధ్యక్షులు దాసరి బాబు, అధికారులు, పట్టణ ప్రజలు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు : సిఐ శ్రీనివాసులు



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : పోరుమామిళ్ల సర్కిల్ పరిధిలో సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. చుటుపక్క గ్రామాలలో కోడి పందేలు, పేకాట, మరే ఇతర విధమైన జూదాలు కానీ, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

# గురిజాల గ్రామంలో గోకులం ప్రారంభించిన బీటెక్ రవి



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : పులివెందుల నియోజకవర్గంలోని తొండూరు మండలంలోని మల్లేల గ్రామం లో గోకులలను ప్రారంభించడం జరిగింది. సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ సంపద సృష్టి విధానంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి, ముందుచూపుతో పనిచేస్తున్నారని, నిత్యం ప్రజలకోసం ఆలోచించే అటువంటి వ్యక్తి రాష్ట్రానికి నాయకుడు కావడం నిజంగా ఏపీకి వరం. కూటమి ప్రభుత్వం రైతులకోసం నిర్మించిన గోకులం షెడ్లను ప్రారంభించడం శుభ పరిణామమని,తాజాగా ప్రారంభించిన గోకులం షెడ్లు, కోళ్ల పెంపకం కోసం కోళ్ళ ఫారాలు నిర్మించడం జరిగిందని, స్థానిక రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలి. రైతులు వ్యవసాయంలో వినూత్న విధానాలు అవలంభించాలి, నానాటికీ పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం సాయంతో సాగు చేపట్టాలని, తద్వారా అన్నదాతల ఆదాయం పెరుగుతుందన్నారు. కేవలం భూమినే నమ్ముకోకుండా, గేదెలు.. మేకలు.. కోళ్ల పెంపకం లాంటివి చేపట్టాలని, వాటికోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీపై రుణాలు ఇస్తుంది. ఇటువంటి వాటిని ఆచరణలో పెట్టడం ద్వారా రైతులు అదనపు ఆదాయార్జన దిశగా ఆలోచించాలి. గత ప్రభుత్వం ధాన్యం సేకరణలో కూడా అవినీతికి పాల్పడిందని, కూటమి ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు జరిపి, రైతులకు సకాలంలో డబ్బు చెల్లిస్తుంది. ప్రతి కుటుంబం ఆదాయం పెంచడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారు. అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తుంగభద్ర హై లెవెల్ కెనాల్ డిస్ట్రిబ్యూషన్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి , వేంపల్లి మండల పరిశీలకులు అజ్జుగుట్టు రఘునాథ్ రెడ్డి, అధికారులు, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి దినపత్రిక సూర్య 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

## ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా నేటి దినపత్రిక సూర్య



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా నేటి దినపత్రిక పనిచేస్తుందని ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తుందని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం నేటి దినపత్రిక సూర్య నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిజం విలువలను పాటిస్తూ నేటికీ సుమారు 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సూర్య దినపత్రిక యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారిమఠం సూర్య విలేకరి వెంకటసుబ్బయ్య, తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలు గుదేశం నాయకులు కానల మల్లికార్జున రెడ్డి, పుట్టా ప్రభాకర్ యాద వ్, మిల్లు శీను, సాంబశివారెడ్డి, పూజ శివ యాదవ్, చాపాడు టిడిపి అధ్యక్షుడు అన్నవరం సుధాకర్ రెడ్డి, మేకల సుధాకర్, నాగయ్య యాద వ్ మండల తెలుగుదేశం నాయకులు తదితరులు ఉన్నారు.

# శ్రీ వాణి విద్యా మందిర్ స్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## గురువులను ఘనంగా సత్కరించిన పూర్వపు విద్యార్థులు





చెన్నూరు, మేజర్‌న్యూస్ : చెన్నూరులోని శ్రీ వాణి విద్యా మందిర్ స్కూల్‌లో 1998-2000లో చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వైభవంగా నిర్వహించారు. పూర్వపు విద్యార్థుల పూర్వ సమ్మేళనకు చెన్నూరు కొత్తరోడ్డులో ఉన్న ఎన్‌బిఎస్ అర్ కన్వెన్షన్ వేదికగా మారింది.ఆదివారం శ్రీవాణి విద్యా మందిర్ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు కలుసుకుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరిం చుకున్నారు.ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. పాఠశాలలో చదివిన రోజులలో ఆడి పాడిన క్షణాలను గుర్తుతెచ్చుకొని అందరూ ఆనందంగా గడిపారు.ఈ సందర్భంగా మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యను నేర్పించిన అప్పటి గురువులను శాలువా పూల మాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు చీర్ల చెన్నయ్య యాదవ్ మాట్లాడుతూ అంతంత మాత్రమే సదుపాయాలు ఉన్న నాటి రోజుల్లో చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉండడం తమకు గర్వకారణంగా ఉందన్నారు. అనంతరం పూర్వ ఉపాధ్యాయులు టి.పి సుధాకర్ రెడ్డి, ఏ.ప్రసాద్, కే.రవికుమార్ రెడ్డి,పద్మనాభ రెడ్డి,ఎం శ్రీనివాసులు, ఐ.సుబ్బారెడ్డి, సిద్దయ్య, ఉపాధ్యాయినీలు లక్ష్మీదేవి, సులోచన, కృష్ణవేణి, ఉమాదేవిలు మాట్లాడుతూ 26 ఏళ్ళ తరువాత కూడా తమను గుర్తుంచుకుని సత్కరించడం ఎంతో సంతోషం కలిగిస్తుందన్నారు. వారి అనుభవాలను పంచుకున్నారు.అనంతరం పూర్వపు విద్యార్థులు మాట్లాడుతూ అందరూ ఒక చోట కలవడంతో పాఠశాలలో చదువుతున్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నామన్నారు.నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ చదువుతో నేడు వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు. మాకు పాటాలు నేర్పి జీవితాలను తీర్చిదిద్దిన గురువులను సన్మానించడం మాకెంతో ఆనందంగా ఉందన్నారు.ఎన్నో ఏళ్ల తర్వాత కలిసిన వారందరూ వయసు హెూదాను మరిచి రారా పోరా అంటూ ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు చక్రపాణి, జయచంద్ర, శ్రీనివాసుల రెడ్డి, శివశంకర్, వెంకట కొండా రెడ్డి, భార్గవ్ కొండారెడ్డి, ప్రతాప్ రెడ్డి, నాగార్జున,వెంకటసుబ్బారెడ్డి, లావణ్య హేమలత,లత,కరి మునిసా, రామ తులసి,ఆదిలక్ష్మి, నర్మద తదితర పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

# కాలువలో గల్లంతైన బాలుడి శవం లభ్యం



రాజుపాళెం, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని పగిడాల గ్రామానికి చెందిన పందిటి జస్వంత్(7)అనే బాలుడు చాపాడు కెసి కాలువలో గల్లంతయిన సంఘటనలో ఆదివారం కాలువలో బాలుడి మృతదేహం లభ్యమైనట్లు రాజుపాళెం ఎస్.ఐ కె. వెంకటరమణ తెలిపారు. శనివారం ఇద్దరు బాలురలతో కలిసి బహిర్భూమికి వెళ్లిన జస్వంత్ చాపాడు కాలువ ర్యాంపు వద్ద శుభ్రం చేసుకుంటుండగా ప్రమాదవశాత్తు కాలువలో పడి నీటి ఉధృతికి కొట్టుకొని పోవడం జరిగింది అన్నారు. రాజుపాళెం పోలీస్ సిబ్బంది ప్రొద్దుటూరు ఫైర్ అండ్ డిజిస్టార్ సిబ్బంది పగిడాల గ్రామ ప్రజల సహకారంతో చాపాడు కాలువ మొదటి కమాను రెండవ కమానుమధ్య ఉన్న కంపచెట్లలో బాలుని మృతదేహాన్ని ఇరుక్కుని ఉండగా వెలికి తీయడం జరిగిందన్నారు మృతి చెందిన బాలుని తండ్రి పందిటి వెంకటయ్య ఫిర్యాదు మేరకు ఈ సంఘటన కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ తెలిపారు సంక్రాంతి సెలవులు ఉన్నందువల్ల తల్లిదండ్రులు తమ పిల్లలను తమ పరిరక్షణలో జాగ్రత్తగా ఉంచుకోవాలని ఎస్ ఐ కె.వెంకటరమణ సూచించారు. పగడాల గ్రామంలో బాలుడి మరణ సంఘటన దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలు తీసుకోవాలని తెలపడం జరిగింది.

# పండుగ విశేషాలు తెలుపుతూ అర్థమయ్యే రీతిలో సూర్య క్యాలెండర్

## సూర్య క్యాలెండర్ ఆవిష్కరణలో కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి



కమలాపురం, మేజర్‌న్యూస్ : గ్రామీణ ప్రజలకు ఉపయోగపడే మంచి వార్త కథనాలు ప్రచురించాలని కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు, నియోజకవర్గం టిడిపి కార్యాలయంలో నేటి దినపత్రిక సూర్య 2025 క్యాలెండరును ఎమ్మెల్యే ఆవిష్కరించారు, పండగ విశేషాలు తెలుపుతూ అర్థం అయ్యే రీతిలో క్యాలెండర్ రూపకల్పన బాగుందన్నారు. వివిధ ప్రాంతాల విశేషాలను తెలుపుతూ నేటి సమాజంలో పత్రికలు ప్రజలకు విద్యార్థులకు బాగా ఉపయోగపడుతున్నాయి అన్నారు, క్యాలెండర్ ను చక్కగా డిజైన్ చేసి పాఠకులకు అందించిన పత్రిక యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు, ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నేటి దినపత్రిక సూర్య కమలాపురం నియోజకవర్గం ఆర్సి ఇన్చార్జి రాఘవ, మండల విలేఖరి చెన్నకేశవులు, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు పుత్త ఎల్లారెడ్డి, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకుడు ఖాదర్ బాషా. సుబ్బారెడ్డి, కొండాయపల్లి మహేశ్వర్ రెడ్డి, జంపాల నరసింహారెడ్డి, కంకర సుబ్బారెడ్డి, రాఘవరెడ్డి, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# అర్థిక శాస్త్ర పరిశోధక విద్యార్థి మౌలాలికి వైవీయూ డాక్టరేట్



కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ : వైవీయూ క్యాంపస్ పీజీ కళాశాల అర్థిక శాస్త్ర పరిశోధక విద్యార్థి మౌలాలికి యోగివేమన విశ్వవిద్యాలయం డాక్టరేట్ ను ప్రకటించింది. మౌలాలీ వైవీయూ అర్థికశాస్త్ర శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్. గణేష్ నాయక్ పర్యవేక్షణలో "ఏ స్టడీ ఆఫ్ లేబర్ వెల్ఫేర్ ప్రాక్టీసెస్ ఇన్ సెలెక్టెడ్ ఇండస్ట్రీస్ ఆఫ్ కర్నూల్ డిస్ట్రిక్ట్" అనే అంశం పైన పరిశోధన చేసి సిద్ధాంత గ్రంధాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించారు. మౌలాలికి వైవియూ పరీక్షల నిర్వహణ అధికారి ఆచార్య కె.ఎస్.వి. కృష్ణారావు డాక్టరేట్ ను అందజేశారు. పరిశోధకుడు రాసిన రెండు పరిశోధన పత్రాలు జాతీయ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. పలు జాతీయ అంతర్జాతీయ సదస్సుల్లో పత్ర సమర్పణ చేశారు. ఈయన ఐసీఎస్ఎస్ఆర్, న్యూఢిల్లీ నుంచి ఫెలోషిప్ పొందారు. డాక్టరేట్ అందుకున్న మౌలాలిని ఉపకులపతి ఆచార్య కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ ఆచార్య ఎస్.రఘునాథరెడ్డి, కుల సచివులు ఆచార్య పి పద్మ, ఆర్థికశాస్త్ర అధ్యాపకులు, స్కాలర్ తల్లిదండ్రులు డి. దస్తగిరమ్మ, డి. సుల్తాన్, భార్య తస్లీమ్, పరిశోధక విద్యార్థులు అభినందించారు.

# తులసి రెడ్డిని కలిసిన మాజీ మంత్రి శైలజానాథ్



వేంపల్లి, మేజర్‌న్యూస్: మాజీ ఏపీసీసీ అధ్యక్షులు,మాజీ మంత్రి వర్యులు సాకే శైలజానాథ్ ఆదివారం వేంపల్లి లో మాజీ రాజ్య సభ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతపురం నుంచి కడప మీదుగా నెల్లూరు వెళుతూ మార్గమధ్యం లో శైలజానాథ్ తులసి రెడ్డిని కలిశారు.తులసి రెడ్డి శైలజానాథ్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో పులివెందుల కాంగ్రెస్ ఇంచార్జ్ ధ్రువకుమార్ రెడ్డి,రామకృష్ణ, ఉత్తన్న, అనిల్ కుమార్ రెడ్డి, బద్రీనాథ్, నాగ రాజు, మహబూబ్ బాషా, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రాజ్యాంగ ప్రకటన కరపత్రాల పంపిణీ

### జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి విజయ జ్యోతి



కలసపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలరెడ్డి పిలుపు మేరకు, "జై బాపు జై భీమ్ జై సంవిధాన్" కార్యక్రమంలో భాగంగా, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, బద్వేల్ నియోజకవర్గ సమన్వయకర్త ఎన్ డి విజయ జ్యోతి ఆధ్వర్యంలో, బద్వేల్ నియోజకవర్గం కలసపాడు మరియు పోరుమామిళ్ల మండల కేంద్రాలలో, రాజ్యాంగ ప్రకటనల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విజయ జ్యోతి మాట్లాడుతూ ! కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, రాజ్యాంగం పై దాడులు, జాతీయ నాయకులకు అవమానపరిచే విధంగా మాట్లాడుతున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా, రాజ్యాంగం యొక్క స్ఫూర్తిని ప్రతి పౌరునికి తెలియాలని ఉద్దేశంతో, అదే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ, ఈ యొక్క కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఈ యొక్క కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముందుకు తీసుకెళ్తామని, అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించేంతవరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు డాక్టర్ అన్వర్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు బాషా, సోహెల్, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## గంగనపల్లె రైతులకు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు



కాశినాయన, మేజర్ న్యూస్: శ్రీ అవదూత కాశినాయన మండలంలోని గంగనపల్లె గ్రామ రైతులు పంట పొలాలకు సాగునీరు కోసం తెలుగు గంగ కాలువ నుండి చెరువుకు నీరు సరఫరా అవ్వడానికి విద్యుత్ కనెక్షన్ లేకపోవడంతో బద్వేల్ నియోజవర్గ టిడిపి సమన్వయకర్త రితీశ్ కుమార్ రెడ్డి, మండల నాయకుడు బసిరెడ్డి రవీంద్రారెడ్డిని విద్యుత్ కనెక్షన్ కొరకు ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయాలని విన్నవించుకోవడంతో వారు వెంటనే స్పందించి అధికారుల ద్వారా 100కెవి ట్రాన్స్ఫారం ఏర్పాటు చేశారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలో ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.

# డ్రైనేజీ నీరు రోడ్లపై ప్రవహించకుండా చూడండి

### వైసిపి జిల్లా కార్యదర్శి కటిక చంద్ర



వేంపల్లి, మేజర్‌న్యూస్ : పట్టణంలోని మెయిన్ బజార్‌లో ఉన్నటువంటి ఆంజనేయస్వామి ఆలయం పక్కన పాత హాల్ వీది నందు రోడ్ల మీద మురికినీరు ప్రవహిస్తుందని ప్రజలు రోడ్ల మీదకు రావడం కి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మురికినీరు చెత్తాచెదారం పేరుకుపోవడంతో చిన్న పిల్లలు అనారోగ్య బారిన పడుతున్నారని ప్రజలు చెప్పుకొచ్చారు. పంచాయతీ సిబ్బంది చొరవ తీసుకొని పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కటిక చంద్ర పంచాయతీ అధికారులను కోరారు.

## వైఎస్ఆర్సీపీ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన సాకం నిలవర్ధన్ రెడ్డి



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : వైఎస్ఆర్సీపీ జిల్లా కార్య దర్శిగా సాకం నిలవర్ధన్ రెడ్డి నియమితులయ్యారు.ఈ మేరకు ఆయనకు వైసిపి అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం గ్రామానికి చెందిన సాకం నీలవర్ధన్ రెడ్డి వైసిపిలో కీలక నాయకుడిగా వ్యవహరిస్తూ గతంలో వైసిపి సోషల్ మీడియా సింహాద్రిపురం మండల ఇన్చార్జిగా నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ గా ఉన్నారు.గతంలో 2019 ,2024 ఎన్నికల్లో కీలకంగా పనిచేసిన నీలవర్ధన్ రెడ్డి. వైసిపి అధిష్టానం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం నా మీద నమ్మకంతో నాకు అప్పగించిన బాధ్యతలు నిక్కచ్చిగా నిర్వర్తిస్తానని నాకు ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి, నియోజవర్గ ఇన్చార్జి వైయస్ భాస్కర్ రెడ్డికి, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవి రెడ్డి శివ శంకర్ రెడ్డికి, సింహాద్రి మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి కి ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

## యువత స్వామి వివేకానందుని ఆదర్శ మార్గంలో పయనించాలి

### ట్రాఫిక్ సీఐ హజీ వల్లి

### గెలుపు ఓటములను స్నేహ పూర్వకంగా స్వాగతించాలి : ఎస్.సి.ఎస్.ఆర్




పులివెందుల మేజర్ న్యూస్ : పులివెందుల పట్టణం లోని వైయస్ఆర్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ అకాడమీ లో స్వామి వివేకానంద జయంతి మరియు సంక్రాంతి సంబరాలలో భాగంగా నెహ్రూ యువ కేంద్ర, ఎస్ సి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ అధినేత సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ల సహకారం తో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలోట్రాఫిక్ సీఐ హజీ వల్లి,సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా స్వామి వివేకానందుని చిత్ర పటానికి పూల మాలలు ఘనంగా నివాళులార్పించి వాలీబాల్ పోటీలు ప్రారంభించారు.

# స్వామి వివేకానంద ఆశయాలతో యువత ముందుకు సాగాలి



వేంపల్లె, మేజర్‌న్యూస్:స్వామి వివేకానంద ఆశయాలను గౌరవిస్తూ ప్రతి యువకుడు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలాని వేంపల్లె ఆర్య వైశ్య అఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) ఉపాధ్యక్షుడు రాయవరం ద్వారకానాథ్ పేర్కొన్నారు.ఆదివారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థాన కార్యాలయంలో అవోపా ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద తన బోధనాలతో ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమంది యువకులను ప్రేరేపించారన్నారు. భారతదేశ ఆధ్యాత్మికథ ఆధారిత సంస్కృతి మరియు బలమైన చరిత్రపై అతని ప్రసిద్ధి ప్రసంగం అమెరికన్ల, మేధావి వర్గం నుండి ప్రశంసలు అందుకున్నారన్నారని తెలిపారు. ఆయనకు సైన్సు మరియు వేదాంతలలో అపారమైన జ్ఞానంతో పాటు మానవ జంతు జీవితం పట్ల సానుభూతి ఉండేదన్నారు. వివేకానంద ఏ విధమైన మూఢనమ్మకాలకు పూర్తి వ్యతిరేకుడిగా ఉండేవాడని తెలిపారు.అనంతరం శ్రీరామ్ రఘునాథ్ సహకరంతో ప్రభుత్వాస్పత్రిలో రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అవోపా,అవోపా మహిళా విభాగం సభ్యులు పాల్గొన్నారు.

## పండగ రోజు పార్వేట ఉత్సవం

### సతి సమేతంగా దేవదేవర్లు గ్రామాల సందర్శన



రాజుపాళెం, మేజర్ న్యూస్: అనాదిగా పుణ్యక్షేత్రమైన వెల్లాల నుంచి పార్వేట ఉత్సవం సంక్రాంతి పండుగ రోజున నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి హనుమత్ వాహనం గంగా పార్వతీ సమేత శ్రీ భీమ లింగేశ్వర స్వామి నంది వాహనంపై చుట్టుపక్కల గ్రామాల్లో డప్పులు చెక్కభజనల కోలాహలం మేళ తాళాల మధ్య ఉత్సవంగా తీసుకువెళ్తారు మంగళవారం వెల్లాల నుంచి ప్రారంభమయ్యే పార్వేట ఉత్సవానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో కె.వి.రమణ ఉత్సవ కమిటీ మండలి తెలిపారు పండగ రోజు ఆయా గ్రామ ప్రజలు గ్రామ పొలిమేర వద్ద స్వామి వార్లకు దేవదాయ శాఖ అధికారులు అర్చకులు పరివా రానికి సాదర స్వాగతం పలుకుతారు ఈ పార్వేట ఉత్సవంతో ఆ గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంటుంది ముందుగా పుణ్యక్షేత్రమైన వెల్లాల నుంచి ప్రారంభమయ్యే పార్వేట ఉత్సవం గోపాయ పల్లె గ్రామం నంద్యాల జిల్లా చాగ లమర్రి మండలం మల్లె వేముల గ్రామం తిరిగి రాజుపాళెం మండలంలోని దద్దనాల, పగిడాల, కుమ్మరపల్లె పర్లపాడు గ్రామంలో సాగుతుంది ఈ పార్వేట ఉత్సవంలో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు మహిళలు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుంటారు

### 15న కనుమ రోజు టంగుటూరులో పార్వేట

సంక్రాంతి పండగ తర్వాత కనుమ రోజు బుధవారం టంగుటూరు గ్రామంలో గంగా పార్వతి సమేత శ్రీ సోమేశ్వర స్వామి ఫార్వేట ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో కె రామచంద్రచార్యులు తెలిపారు. అలాగే రుక్మిణి సత్యభామ సమేత శ్రీ మదన గోపాల స్వామి పార్వేట ఉత్సవం వైభవంగా నిర్వహిస్తారు. పార్వేట ఉత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం భోగి పండుగ పురస్కరించుకుని స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు అభిషేకాలు సంక్రాంతి పండుగ రోజు మంగళవారం మధ్యాహ్నం 3గంటలకు దువ్వూరు మండలం మురళి నగర్ శ్రీ లక్ష్మీ శ్రీనివాస మహిళ బృందం చే కోలాట ప్రదర్శన కనుమ రోజు బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు గంగా పార్వతి సమేత శ్రీ సోమేశ్వర స్వామి పార్వేట గ్రామ ఉత్సవం సాంస్కృతిక కార్యక్రమాలు కళాబృందం వేషధారణలు చెక్కభజన తప్పెట్లు మంగళ వాయిద్యాల నడుమ పార్వేట ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు

# రాయలసీమ అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో 'సీమ' సదస్సు

## ప్రభుత్వ రాయలసీమ వ్యతిరేక ధోరణిపై వెల్లువెత్తిన ఆగ్రహం





కడప సిటీ మేజర్ న్యూస్ : రాయలసీమకు రావాల్సిన పరిశ్రమలు సంస్థలు ప్రాజెక్టులు ఇవ్వకుండా, ఇక్కడున్న సంస్థలను తరలించడాన్ని రాయలసీమ ప్రజలపై దాడిగా ఇక్కడి పౌర సమాజం చూస్తున్నదని లిమాజీ మంత్రి, పిసిసి మాజీ అధ్యక్షులు, సింగనమల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సాకే శైలజానాద్ అన్నారు. రాయలసీమ అభి వృద్ధి వేదిక ఆధ్వర్యంలో కడప ఐఎంఏ హాల్లో కన్వీనర్ డాక్టర్ సి ఓబు ల్ రెడ్డి అధ్యక్షతన ఆదివారం జరిగిన సీమ సదస్సులోలి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మంచి బిజినెస్, సాంకేతిక సేవలు, లాభాలు, శాఖలు, కరెన్సీ చెస్ట్ సౌకర్యం ఇలా అనేక అంశాల్లో ఏపీజీబీ దేశంలోనే అగ్రగామి బ్యాంకుగా ఉన్నా విలీనం తర్వాత దాని ప్రధాన కార్యాలయాన్ని కడప నుంచి అమరావతికి తరలించాలనుకోవడం రాజకీయ దుర్మార్గమని, దీనిపై మాజీ, ప్రస్తుత ప్రజా ప్రతినిధులు అంతా ఎవరి స్థాయిలో వారి లో ప్రతిఘటించాలని, లేకపోతే చరిత్రలో దోషులుగా మిగిలిపోతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి పి అనంతపురం జిల్లా కార్యదర్శి అక్బర్, పుట్టపర్తి జిల్లా కార్యదర్శి గంగాధర, కార్మిక సంఘాల నేతలు కామనురు శ్రీనివాసులు రెడ్డి (సిఐటియు), నాగ సుబ్బారెడ్డి (ఎఐటి యుసి), మక్బూల్ (ఆర్ సి పి), శ్రీనివాస్, అయ్యవారు రెడ్డి (ఇన్సూ రెన్స్), అజీజ్, జగదీష్, ప్రసన్న (బ్యాంకింగ్), సుదర్శన్, శివశంకర్ (విద్యుత్), మహేష్ (ఉపాధ్యాయ), రామకృష్ణారెడ్డి (పెన్షనర్స్), వెంకటేశ్వర్లు, శివరాం (సైన్స్), ఓబులేసు (విద్యార్థి), తస్లీం, లక్ష్మీదేవి (మహిళ), రాజు (ఎన్జీవో), దస్తగిరి రెడ్డి (రైతు), యువజన, వ్యవసాయ కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కలసపాడులో జడ్పీ హైస్కూల్ 1991 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కలసపాడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన కలసపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1991 సంవత్సరంలో టెన్త్ క్లాస్ చదివిన పూర్వపు విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం ఆదివారం కలసపాడు లోని చిత్త మనోహర్ రెడ్డి కల్యాణ మండపం నందు పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ ఎస్ సి విద్య పూర్వ విద్యార్థులు గెట్ టు టుగెదర్ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులందరూ కలిసి ఆత్మీయ సమ్మేళనం జరుపుకునేందుకు గెట్ టుగెదర్ ఆహ్వాన పత్రికను విడుదల చేసి అనంతరం ఈ కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమంలో కే శ్రీనివాసులు రెడ్డి, తప్పేట నాగయ్య, వి వి రత్నకుమార్, జి వెంకటేశ్వర్లు పూర్వ విద్యార్థులైన రమణయ్య స్వామి, ఎస్ భాస్కర్ రెడ్డి, కే భూపాల్ రెడ్డి, కే సుబ్బయ్య ఆచారి తదితరులు ఆప్యాయంగా పలకరించుకొని గత అనుభవాలను పంచుకున్నారు వారి వారి వివరాలను పంచుకొని ఎంతో ఉత్సాహంగా ఆనంద పరవశ్యంగా కార్యక్రమం జరుపుకొని కార్యక్రమంలో సహబంతి భోజన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమాన్ని పలువురు నాయకులు పాల్గొని ఆస్వాదించారు. వీరి ఆలోచన విధానాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకొని పూర్వపు విద్యార్థులు అందరూ కూడా ఇలాగే గెట్ టుగెదర్ ఏర్పాటు చేసుకుంటే ఎంతో బాగుంటుందని పలువురు ఆశాభవం వ్యక్తం చేశారు.

# రేపు భోగి రోజున గోదా దేవి శ్రీకృష్ణుల కళ్యాణం



పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని పురాణ ప్రసిద్ధి చెందిన శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో రేపు భోగి రోజున శ్రీ గోదాదేవి శ్రీకృష్ణుల కళ్యాణాన్ని ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో వెంకటరమణ తెలిపారు. పెద్దపల్లి శ్రీనివాసులు, మంజుల దంపతులు, తిరుపాలు, సుబ్బమ్మ దంపతుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు రాజేశ్ స్వామి నేతృతంలో నిర్వహిస్తున్నారని ఆయన వెల్లడించారు ఈ కార్యక్రమంలో శ్రీ రంగనాథ స్వామి దేవస్థానం చైర్మన్ సుధీకర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు పాల్గొంటారని ఆయన వెల్లడించారు. శ్రీ గోదాదేవి శ్రీకృష్ణుల కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని స్వామివారి ఆశీస్సులకు పాత్రులు కావాలని ఆయన వెల్లడించారు.

# నేడు వేంపల్లెలో శ్రీ గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం



వేంపల్లి, మేజర్‌న్యూస్: శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం శ్రీ గోదాదేవి సమేత వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ విశ్వనాథ రెడ్డి తెలిపారు.ఆలయ అర్చకులు అచ్యుత్ నారాయణా చార్యుల నేతృత్వంలో భక్తుల సహ కారంతో 13న భోగి రోజున సాయంత్రం 4 గంటలకు స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహిస్తున్న ట్లు తెలిపారు.కావున భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# గెలుపు ఓటమి సరి సమానంగా స్వీకరించాలి

## జాతీయ యువజన ఉత్సవం




కడప సిటీ, మేజర్‌న్యూస్: గెలుపు ఓటములను సరి సమానంగా స్వీకరించేందుకు క్రీడాకారులు మానసికంగా సిద్ధంగా ఉండాలని నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి మణికంఠ, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ సురేష్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను మున్సిపల్ క్రీడా మైదానంలో నిర్వహించారు. స్వామి వివేకానంద అనుసరించిన మార్గాన్ని యువత అలవర్చుకొని జీవితంలో ముందుకు ప్రయాణం సాగించాలని సూచించారు. వివేకానందుని జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ స్మరించు కోవాలని కోరారు.గ్రామీణ ప్రాంతాలలోని అట్టడుగు క్రీడాకారుల సామర్థ్యాలను వెలికి తీసేందుకు భారత ప్రభుత్వ ,నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా అన్ని ప్రాంతాల నుండి 20 టీములు వాలీబాల్ పోటీల కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే క్రీడా కార్యక్రమాలలో తప్పనిసరిగా క్రీడాకారులు పాల్గొనే విధంగా చొరవ చూపాలని సూచించారు. క్రీడలలో పాల్గొనడం ద్వారా ఉత్సాహం ఏర్పడుతుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన యువత ఉత్సాహంగా పోటీలలో పాల్గొన్నారు. క్రీడా పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు ఉత్కంఠ భరితంగా ఆటను ఆస్వాదించారు. క్రీడలలో ఉన్నతమైన విజయం సాధించడం ద్వారా భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలకు మంచి మార్గం ఏర్పాటు అవుతుందని అన్నారు. టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి నగదు బహుమతులు, ట్రోఫీని అందించారు. కార్యక్రమంలో రిటైర్డు తహశీల్దార్ ఉమా మహేశ్వర రావు,రిటైర్డు పిజికల్ డైరెక్టర్ దాసు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు..!

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, మేజర్‌న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సుపరిపాలనలో ఆకాంక్షిత జిల్లాగా వైఎస్ఆర్ కడప జిల్లాలో.. అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలకు సంతృప్త స్థాయిలో అందుతున్నందుకు సంతోషంగా ఉందని.. ఈ సంక్రాంతి పండుగ జిల్లా ప్రజలకు మరిన్ని శుభాలు అందించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆకాంక్షించారు. భోగి మంటల వెచ్చటి వెలుగులు పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని ప్రసాదించాలని... మకర సంక్రాంతి కాంతులతో ప్రతీ ఇల్లు సంక్షేమ,. సౌభాగ్యాలతో శోభాయమానంగా వెలుగొందాలని.. కనుమ కాంతులతో పల్లెసీమలు.. పశుసంపద, వ్యవసాయ, ఉద్యాన పంటలతో సుభిక్షంగా కలకళలాడాలని ఆకాంక్షిస్తూ... ఆదివారం జిల్లా కలెక్టర్ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. వ్యవసాయాధారిత జీవనం సాగించే తెలుగు రాష్ట్రాలలో సంక్రాంతి పండుగకు ప్రత్యేకత ఉందని, కొత్త పంటలు చేతికందిన రైతులు, ఇంటినిండా ధాన్య సిరుల సంపదల మధ్య ఆనందంగా జరుపుకునే పండుగే ఈ సంక్రాంతి అన్నారు. సనాతన సంప్రదాయాలను గుర్తుకు తెచ్చి, అల్లుళ్ళు, బంధుమిత్రులతో సరదాగా చేసుకునే పండుగే సంక్రాంతి అన్నారు. ఈ ఏడాది ప్రకృతి అన్నివిధాలా కరుణించి.. జిల్లాలో సమృద్ధిగా వర్షాలు కురిసి.. సిరుల పంటలు పండాలన్నారు.




ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, అందరి భాగస్వామ్యంతో అభివృద్ధిలో జిల్లా ముందడుగు వేయాలని ఈ సందర్భంగా వారు అభిలషించారు.

## స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** యువతకు స్ఫూర్తి ప్రదాత, దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తంచేసినచైతన్యమూర్తిస్వామి వివేకానందజయంతి వేడుకల్లో భాగంగా రాజంపేట అసెంబ్లీ పార్లమెంట్ నియోజకవర్గ జనసేనపార్టీ నాయకులురామశ్రీనివాస్‌జాతీయయువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత లేవండి మేల్కొనండి లక్ష్యం చేరే వరకుఆగకండి అంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల నాగ నితిన్,మహేష్,శివ, అర్ష, నవీన్, చింటూ తదితర యువకులు పాల్గొన్నారు



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : రైల్వేకోడూరు: మధ్యాహ్నం విజయ కన్వెన్షన్ నందు ఉమ్మడి కడప జిల్లా కోఆప్షన్ మెంబెర్ వైస్ అన్వర్ బాషా మనవడు ఎంపీటీసీ రౌఫ్ కుమారుడు ఫర్దిన్ తస్మియా ల వలిమ ఫంక్షన్ కు హాజరై నూతన వధువురలకు పుష్పగుచ్చమ్ అందచేసి షాది ముబారక్ తెలియచేసిన వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అయినతోపాటు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పంజం సుకుమార్ రెడ్డి,వైస్ ఎంపీపీ ధ్వజా రెడ్డి,జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఎలకచర్ల శివారెడ్డి,గుతిరెడ్డి హరినాథ్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్ ,జడ్పీటీసీ రత్నమ్మ,ఎంపీటీసీ బండారు మల్లికార్జున, రాజారెడ్డి,పాల్గొన్నారు.

## పీలేరు అవినీతి సర్పంచ్ డాక్టర్ హబీబ్ భాషాపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి

సిపిఐ నాయకుడు టియల్ వెంకటేష్

**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు పంచాయతీ సర్పంచ్ డాక్టర్ హబిబ్ భాషను ,ఇంచార్జ్ సర్పంచిగా ఉన్న షేక్ జీనత్ షఫీ ల పై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని పీలేరు నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి టి ఎల్ వెంకటేష్ ఆదివారంతెలిపారు. గత నాలుగు సంవత్సరాల పాలనలో వీరిద్దరూ దాదాపు కోటి 50 లక్షలు దిగమింగి అవినీతికి పాల్పడ్డారని 1952 నుండి నుండి 2020 వరకు 12 మంది సర్పంచులు గా ఉన్నారని వారు ఎవరు పంచాయతీ నిధులను దుర్వినియోగం చేయలేదని నీతి నిజా యితీగా ప్రజలకు సేవ చేశారని . ఈ ఇద్దరి మైనారిటీల సర్పంచుల వల్ల మైనారిటీల మనోభావాలు దెబ్బతీశాయని దీనికి తోడు ముగ్గురు అధికా రులుజిఎల్‌వరప్రసాద్, రెడ్డి ప్రసాద్, గఫూర్ సాహెబ్ సస్పెండ్ అయ్యారని వారి కుటుంబాలు వీధిన పడ్డాయని సర్పంచ్ ల ఇద్దరికీ పీలేరులో కోట్ల విలువచేసేఆస్తులు ఉన్నాయని. రెవెన్యూ రికవరీ చట్టం కింద కేసు నమోదు చేసి కాజేసిననగదును రాబట్టాలని టీయ ల్ వెంకటేష్ ప్రభుత్వాన్ని కోరారు.



# ఫైనల్ మ్యాచ్లో విజయం సాధించిన చింతకాయలపల్లె టీం

– విజయం సాధించిన టీంకు షీల్డ్, 50 వేల రూపాయలు నగదు బహుమతి అందజేసిన డి.ఎస్.పి




**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ :** రాజంపేట మండలం వెంకట రాజంపేట వద్ద ఉన్న ఊటుకూరు చెరువులో జరుగుతున్న గీతాంజలి ప్రీమియర్ లీగ్ సీజన్ 3 క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో విజేతగా చింతకాయలపల్లి టీం నిలిచింది. దాదాపు నెలరోజులుగా ఈ టోర్నమెంట్లు జరుగు తున్నాయి. ఈ టోర్నమెంట్లో కడప తిరుపతి ఉమ్మడి జిల్లాలో చెందిన దాదాపు 39 టీములు టోర్న మెంట్లో పాల్గొని చివరి దశకు వెంకటరాజంపేట – చింతకాయలపల్లి టీంలో ఫైనల్ లో నిలిచాయి. ఆదివారం ఉదయం ప్రారంభమైన చింతకాయలపల్లి వర్సెస్ వెంకట రాజంపేట టీం లు హోరా హోరీగా తలపడి చింతకాయలపల్లి టీం విజయం సాధించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజంపేట డిఎస్పి సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంట్లో ఇంత పెద్ద ఎత్తున ఇన్ని టీములు పాల్గొన్న ఈ టోర్నమెంట్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆర్గనైజేషన్ ఎన్నో పకడ్బందీ చర్యలు తీసుకున్నారని ఇందుకు వారిని అభినందిస్తున్నామన్నారు. అలాగే తాను బాల్యంలో ఉన్నప్పుడు పాల్గొన్న టోర్నమెంట్ల గురించి , జరిగిన సన్నివేశాల గురించి ఆయన వివరించారు. తదనంతరం విజేతగా నిలిచిన చింతకాయలపల్లె టీంకు గీతాంజలి కళాశాల కరస్పాండెంట్ ఎస్వి రమణ స్పాన్సర్ చేసిన 50 వేల రూపాయల నగదును అందజేశారు. అలాగే రన్నర్ గా నిలిచిన వెంకట రాజంపేట టీంకు సంబాబు వినయ్ స్పాన్సర్ చేయబడిన 30000 నగదును బహుమతిగా అందజేశారు. అలాగే మూడవ బహుమతిగా భువనగిరి పల్లి టీంకు 30000 నగదును బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యదర్శి డాక్టర్ సుధాకర్, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జిల్లా లీగల్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, నేషనల్ వాలీబాల్ కోచ్ శామీర్ భాష ,ఊటుకూరు చెరువు నీటి సంఘం అధ్యక్షులు నామ హరినాథ్, నాగినేని నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు నాయుడు, , రమణ నాయుడు , గుగ్గిళ్ళ చంద్రమౌళి , మాజీ పిపి వెంకటసుబ్బయ్య , వెంకట స్వామి, చల్ల సుధాకర్ , శ్రీను , వేణుగోపాల్, తోటరామయ్య, ఉద్దండం సుధాకర్, వరదయ్య తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ కీర్తిని ప్రపంచానికి చాటిన మహనీయుడు స్వామి వివేకానంద

– ఏబీసీ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి కితాబు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** భారతీయ సంస్కృతిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు స్వామి వివేకానంద అని ఏబీసీ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి అన్నారు.ఆదివారం స్వామి వివేకానంద 162వ జయ ంతి సందర్భంగా స్థానిక సొసైటీ కాలనీ పార్క్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు.యువతకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన స్వామి వివేకానంద ఆశయాలను అందించడం కోసం మొదటిసారిగా మదనపల్లి పట్టణంలోసొంత నిధులతో స్వామి వివేకానంద విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతోపాటు అందరితో కలసి రాజకీయాలకు అతీతంగా మువజన దినోత్సవ వేడుకలను కన్నుల పండుగ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి,డియస్పి కొండయ్య నాయుడు,పోలీస్ డిపార్ట్మెంట్ సిఐలుఎస్ఐ లు,విజయభారతి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.సేతు,బిజెపి నాయకులు బండి ఆనంద్,ఎల్లం పల్లి ప్రశాంత్,నారద రెడ్డి,బర్నెపల్లి రవికుమార్,జబ్బల శ్రీనివాసులు,పూల నాగరాజు,డి.ఆర్.జగదీష్,ఆ కుల కృష్ణమూర్తి, బిసిహెచ్.పి.ఎస్ అధ్యక్షులు బోడెం రాజశేఖర్,ఎమ్మార్పీఎస్ నాయకులు నరేంద్రబాబు,మరసం ప్రధాన కార్య దర్శి యుగంధర్ ఆచారి,ఏబీవీపీ విద్యార్థి సంఘం నాయకులు,వడ్డెర సంఘం నాయకులు రెడ్డెప్ప,సొసైటీ కాలనీ ప్రజలు హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ అప్పనపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత, మార్గదర్శి స్వామి వివేకానంద అన్నారు.అలాగే రాష్ట్ర యువతకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఆత్మవిశ్వాసం,కర్తవ్య నిబద్ధత,పరోపకారం అనే పదాలకు నిలువెత్తు రూపం స్వామి వివేకానంద అని గుర్తు చేశారు.యువతే దేశ భవిష్యత్తు అని చాటి చెప్పిన స్వామి వివేకానంద మాటలు యువతరం సాకారం చేయాలని పిలుపునిచ్చారు.వివేకానందుని జీవితం యువతకు ఆదర్శం కావాలని ఆకాంక్షించారు.వివేకానందుని ఆలోచనలు యువత అందిపుచ్చుకొని ఉజ్వల భవిష్యత్తుకు రాజబాటలు వేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు,యువత,ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు మనసు వెన్నలాంటిది... షేక్ షఫీ ఉల్లా

**పీలేరు మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మనసు వెన్నలాంటిదని గతంలో 14 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా ఉన్న ఆయన ఎన్నో వడిదడుగులు ఆటుపోట్లను ఎదుర్కొని రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేశారని పీలేరు నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకుడు పారిశ్రామికవేత అన్న దాత షేక్ షఫీ ఉల్లా శనివారం తెలిపారు. గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో తనతో పాటు తన సహచరుల ను ఎన్నో ఇబ్బందులు పెట్టారని ఆయనను వాటిని ఎదుర్కొని ధైర్యంగా నిలబడి ఇతరులకు ధైర్యం చెప్పి సమస్యలను ఎదుర్కొంటూ వచ్చారని ఆయన తెలిపారు. ఆరు నెలలకు మునుపు ఎన్నికల ప్రచార సమయంలో చంద్రబాబు నాయుడు తో పాటు రాష్ట్రస్థాయి నాయకులు పైన కార్యకర్తల పైన తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపించారని ఈ విషయాలన్నీ ప్రత్యక్ష ప్రసారాలు మీడియా ద్వారా తెలుసుకున్న ఓటర్లు వైసీపీకి తగిన బుద్ధి చెప్పి 175 సీట్లకు గాను 11 సీట్లకే పరిమితం చేశారని చివరికి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారని. చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత మాజీ ముఖ్యమంత్రి పై కేసులు పెట్టి జైలుకు పంపే అధికా రం అవకాశం ఉన్నప్పటికీని ఆయన ఆ పని చేయలేదని చంద్రబాబు మనసు ఎలాంటిదో రాష్ట్ర ప్రజలకు అందరికీ తెలిసిందని షఫీ ఉల్లా తెలిపారు. పాత కక్షలను మనసులో



పెట్టుకోకుండా అప్పులు ఊబిలో కూరుకుపోయిన మన రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి నిశ్చయించి ప్రధానమంత్రి నరేంద్ర మోది ద్వారా లక్షలు కోట్ల రూపా యలు మంజూరు చేయించుకుని పోలవరం తోపాటు అమరావతి కృష్ణపట్నం ఎన్టిపిసి విశాఖ దక్షిణ రైల్వే, కోస్తా రైల్వే జోన్లలో రైల్వే రోడ్ల నిర్మాణాలు పారిశ్రామిక పార్కులు, రాయల సీమలో ప్రాజెక్టులు చంద్ర బాబు ప్రధా నమంత్రి ద్వారా ప్రారం భోత్సవాలు చేయించారని మూడు రోజులకు మునుపు తిరుమల దర్శనా నికి టికెట్ల టోకన్ల విషయమై తొక్కి సలాటలో 6 మంది మృతి చదగా అప్పటికప్పుడే ఆయన స్పందించి బాధితకుటుంబాలను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి 25 లక్షలు మంజూరు చేయించి వారి కుటుంబం లోని ఒకరికి ప్రైవేటు ఉద్యోగము మరియు , పిల్లల చదువు కోసం సహాయం చేస్తామని ప్రకటించిన ఆయన మనసు వెన్నలాంటిదని షేక్ షఫీ ఉల్లా తెలిపారు.

# ప్రయాణికులకు అసౌకర్యంగా చిట్వేల్ ఆర్టీసీ బస్టాండ్

## పూర్తి చెత్త చెదారంతో నిండిపోయిన మరుగుదొడ్లు



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం ఆర్టీసీ బస్టాండు ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తుంది పత్రికలలో వచ్చిన వార్తలకు తక్షణమే స్పందించిన అధికారులు కొంతవరకు అక్కడ పరిస్థితులను పరిసరాలను పరిశుభ్రంగా చేయడం అక్కడ కొంతమంది ఆర్టీసీ అధికారులు కూడా ఉండడం సమంజసంగా ఉన్నప్పటికీ ప్రయాణికులు అక్కడ దిగిన వారికి మరుగుదొడ్లు అందుబాటులో లేక తీవ్ర అవస్థలు పడుతున్నారుచూడడానికి మాత్రమే పైకి శుభ్రంగా ఉంటుంది లోపల మరుగుదొడ్లు లాంటివి చూస్తే అసౌకర్యంగా అపరిశుభ్రతగా ఉండడం గమనించవచ్చు బహిరంగ బహిర్గతంగా ఉన్న ప్రదేశాలను మాత్రం శుభ్రంగా తీర్చిదిన్నప్పటికీ మరుగుదొడ్లు వదిలేయడం వల్ల ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు ఇక్కడఅధికారుల నిర్లక్ష్యం ప్రస్ఫుటంగా కనబడుతుంది ఆర్టీసీ అధికారులు తమకు ఏమి సంబంధం లేదు అన్నట్లుగా వ్యవహరించడం తీవ్ర విమర్శలకు తావిస్తుంది ప్రజలకు ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించవలసిన బాధ్యత ఆర్టీసీ బస్టాండ్ లో ఆర్టీసీ ఆర్టీసీ అధికారులపై ఉందని ఆర్టీసీ బస్టాండ్ లో కూర్చున్న ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రయాణికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు త్రాగడానికి కనీసం నీటి సౌకర్యం లేదు ఎండలు పూర్తిగా మండుతున్న వేళ ఫ్యాన్లు కూడా లేకపోవడం చాలా బాధాకరము ముఖ్యంగా ఆర్టీసీ సిబ్బంది ఎవరు అక్కడ లేకపోవడంతో ఆర్టీసీ బస్సులు కూడా బస్టాండ్ లోపలికి వచ్చి పోవడం లేదని ఎండ తీవ్రతకు బయట నిలబడటానికి తీవ్ర ఇబ్బందిగా ఉందని కచ్చితంగా అక్కడ కచ్చితంగా ఆర్టీసీ అధికారిని నియమించాలని ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు రాజంపేట డిపో మేనేజర్ బస్టాండ్ పై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి తీవ్ర అసౌకర్యంగా ఉన్న ముఖ్యంగా మరుగుదొడ్లను తొందరగా అనుభవం లేక తీసుకురావాలని బస్టాండ్ లోకి నీటి సౌకర్యం కూడాఏర్పాటుచేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు



# పల్లెల్లో సంక్రాంతి సంబరాలు మొదలు



**పెనగలూరు, మేజర్‌న్యూస్ :** పెనగలూరు మండలంలోని కొత్త సింగనమల గ్రామానికి చెందిన యువకులు సిటీ నుంచి తమ గ్రామానికి పండుగ సెలవు దినాల కారణంగా ఇంటికి రావడంతో తమకు దగ్గరలో ఉన్నటువంటి మైదానంలో వాలీబాల్ క్రికెట్ వంటి ఆటలతో అబ్బుర పరు స్తున్నారు. ఉద్యోగాలకు సెలవులు ఇవ్వడంతో తమ గ్రామానికి చేరుకు న్నామని అందుకనే పక్కనే ఉన్నటువంటి మైదానంలో ప్రశాంతంగా గడుపుతున్నామని ఆటలాడుతున్న వారందరూ తెలిపారు. అంతేకాకుండా ఈ పది రోజులు ఆటపాటలతో ఇష్టమైన పిండివంటలు తింటూ గడుపుతామని సంక్రాంతి సంబరాలు ఉత్సాహంగా జరుపుకుంటామని తెలియజేశారు.

# ఒదేటివారిపల్లిలో మహిళ పరిస్థితి విషమం



**పెనగలూరు ,మేజర్‌న్యూస్ :** పెనగలూరు మండలానికి సంబంధించిన ఒదేటివారి పల్లి గ్రామంలో గత కొద్ది కాలంగా భూ తగాదా విషయంలో శిరిశెట్టి సుమతికి మరియు శిరి శెట్టి చంద్రశేఖర్ కి గొడవలు జరుగుతూనే ఉన్నాయి. జనవరి 12 ఆదివారం ఎవరూ లేని సమయంలో సిరి శెట్టి చంద్రశేఖర్ మరియు అతని భార్య లక్ష్మీదేవి వారి కుటుంబ సభ్యులు కలసి సిరి శెట్టి సుధామని పై దాడి చేయగా తీవ్ర రక్తపాతమై ప్రాణా పాయ స్థితిలో ఉండగా పక్కనున్నవారు గమనించి 108 కి ఫోన్ చేయగా అంబులెన్స్ వచ్చి వెంటనే పెనగలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వారు మెరుగైన చికిత్స కోసం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లమని సూచించారు దాంతో పేషెంట్ ని వెనువెంటనే అంబులెన్స్ లో రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాజంపేట ఆసుపత్రి సిబ్బంది వారు మూడు రోజులు ఖచ్చితమైన చికిత్స అవసరమని అందుకోసం ఆసుపత్రులోనే ఉంచమని తెలియజేశారు.

# అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు: సీఐ మహమ్మద్ అలీ



**రాజంపేట, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండగ సందర్భంగా రాజంపేట రూరల్ పరిధిలోని సిఐ మహమ్మద్ అలీ. జిల్లా ఎస్పీ .రాజంపేట డిఎస్పి. ఆదేశాల మేరకు మీడియాతో మాట్లాడారు.రాబోవు సంక్రాంతి పండగ ప్రజలందరూ సంతోషకర వాతావరణంలో జరుపుకోవాలని రూరల్ సీఐ మహమ్మద్ అలీకోరుకుంటూ, సంక్రాంతి పండగ సందర్భంగా ప్రజలందరికి పలు సూచనలు చేయటమైనది. ఇందులో భాగంగా పండగ పేరుతో కోడిపందెలు, పేకాట ఇతర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోనబడును. అలాగే సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘికకార్యకలాపాలకు ఎవ్వరు పాల్పడరాదు.గతంలో సం క్రాంతి పండుగ సమయంలో కోడి పందేలు, జుదాలకు పాల్పడిన వారిపై గట్టి నిఘా పెట్టడమైనది. అనికోడి పందేలు, జుదాలు, పేకాట వంటి వాటిని ఆడిన, ఆడించిన వారిపై కేసులు నమోదైన యెడల, అట్టి వారికి ఉద్యోగ అవకాశాలు మరియు ఇతర దేశాలకు వెళ్ళుటకు పాస్ పోర్ట్ వంటివి మంజూరు చేయుటకు వీలుకాదు. పల్లెలో అక్రమముగా మద్యం అమ్మడము, బెల్టు షాపులు నిర్వహించడం, నాటు సార తాయారు చేయటము మరియు అమ్మటం చేసే వారిపై గట్టి నిఘా ఉం చటమైనది. ఎవరైనా ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే వారిపై షీట్లు తెరువబడును, మరియు పీ. డీ ఆక్ట్‌ప్రకారంకఠీనచర్యలు తీసుకోనబడును. ఇక పల్లెలో పండుగ సమయలో, ప్రశాంత వాతావరణి భంగం కలింగించి, ఘర్షణలకు పాల్పడితే వారిపై రౌడీ షీట్లు తెరువబడును. అని అన్నారు అలాగే సొంత వాహనాలో వేరే ఊర్లకు ప్రయనిచేవారు, తగిన జాగ్రత్తలు తీసుకొని, రోడ్డు ప్రమా దాలు జరగకుండా సురక్షితంగా ప్రయాణం చేయాలని తెలియజేశారు.

# టీ బంకు శీనువాసులు ఆకస్మిక గుండిపోటుతో మృతి



**రైల్వే కోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని టోల్గేట్ ప్రాంతం నందు దాదాపు 40 సంవత్సరాలుగా టీ బంకు ను నిర్వహిస్తూ ఉన్న పలంగా దాసరి శ్రీనివాసులు శనివారం ఆరున్నర గంటల పైన ప్రాంతంలో ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందినట్లు స్థానికులు విలేకరులకు తెలిపారు. ఇటీవల కాలంలో ఆయన సతీమణి రెండు వారాల క్రితం అనారోగ్యంతో అమర హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ ఉన్న సందర్భంలో దానిని జీర్ణించుకోలేని భర్త శ్రీనివాసులు శనివారం 6:30 గంటలకు పైన సమయంలో ఆకస్మికంగా గుండె పోటుతో కుప్ప కూలిపోయారని, హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుపోగా శ్రీనివాసులు మృతి చెందినట్లు స్థానికులు విలేకరులకు తెలిపారు.



# సంక్రాంతి ప్రజల జీవితాలలో కొత్త కాంతులు నింపాలి

## – శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శ్రీనివాసులు

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా సంక్రాంతి నిలుస్తుందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. సంక్రాంతి పండుగ ప్రజలందరి జీవితాల లో కొత్త కాంతులు నింపాలని ఆకాంక్షించారు. సొంత గ్రామాల మీద మమకారానికి, రైతులకు ఇచ్చే గౌరవానికి ప్రతీక సంక్రాంతి నిలుస్తుందన్నారు. తెలుగు లోగిళ్లు శుభాలకు, సుఖసంతోషాలకు నెలవు కావాలని, రైతుల ఇంట ఆనందాలు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా గత జగన్ ప్రభుత్వం కృషి చేసిందని,అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందించిందని ఆయన గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఎనిమిది మాసాలవుతున్నా ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అందివ్వక పోగా, నిత్యావసర సరుకుల ధరలు, వంట నూనెలు విపరీతంగా పెరగడంతో ప్రజలకు పండుగ భారంగా మారిందన్నారు. రైల్వే కోడూరు నియోజక వర్గ ప్రజలకు కొరముట్ల శ్రీనివాసులు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

# స్వామి వివేకానంద 162 జయంతి నివాళులర్పించిన మండలాధ్యక్షుడు సాయం శ్రీధర్



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు పట్టణంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మహనియుడు స్వామి వివేకానంద 162 జన్మదినాన్ని పురస్కరించుకుని జాతీయ యువజన దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు సాయం శ్రీధర్ ,రాష్ట్ర కిసాన్ మోర్చా హార్టికల్చర్ మాజీ కన్వీనర్ తోట శ్రీనివాసులు, సీనియర్ నాయకులు వాకచర్ల సుబ్బారావు, కాళప్పగారి రాము, మహేష్, రమేష్, చంద్రశేఖర్ రెడ్డి, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు సాయం శ్రీధర్ మాట్లాడుతూ స్ఫూర్తి ప్రదాత శ్రీ స్వామి వివేకానంద స్ఫూర్తితో భారతదేశ అభివృద్ధిలో యువత అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, సమాజహితం కోసం కూడా ముందడుగువేయాలని, సమసమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని కోరారు.

# ఈ సంక్రాంతికి ప్రజల జీవితాల్లోకి కొత్త కాంతులు రావాలి

## – సర్పంచ్ పసుపులేటి చలపతి,పసుపులేటి శశికుమార్ ఆకాంక్ష



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఈ సంక్రాంతికి ప్రజల జీవితాల్లోకి కొత్త కాంతులు రావాలని సర్పంచ్ పసుపులేటి చలపతి ఆయన తనయుడు పసుపులేటి శశికుమార్ ఆకాంక్షించారు.ఆదివారం మదనపల్లి రూరల్ మండలం, కురవంక గ్రామపంచాయతీ ప్రజలు,అధికారులు, వార్డు మెంబర్లు, కార్మికులకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.మకర సంక్రాంతి పండగను ఇంటికి వచ్చే బంధువులు,స్నేహితులు,శ్రేయోభిలాషులు నడుమ ఆనందంగా జరుపుకోవాలని కోరారు.హిందువులకు ఎంతో ముఖ్యమైన ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాల న్నారు.కురవంక గ్రామపంచాయతీని ఆదర్శంగా తీసుకొని అన్నివిధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.రానున్న వేసవి కాలంలో నీటిని వృధా చేయకుండా జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు.కురవంక పంచాయతీని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న తనకు ప్రతి ఒక్కరు సహకరించాలని సర్పంచ్ పసుపులేటి చలపతి విన్నవించారు.